



# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక







హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 206, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 312 - సెప్టెంబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## విజయవాడను చుట్టుముట్టిన వరద



- నగరంలో రికార్డు స్థాయిలో వర్షం : 30 ఏళ్ల రికార్డు

విజయవాడ :విజయవాడ నగరంలో రికార్డు స్థాయిలో వర్షం కురిసింది. దీంతో 30 ఏళ్ల రికార్డు బద్దలైంది. చరిత్రలో ఎన్నడూ లేనంతగా.. మిగతా..2లో

## సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలు పడే అవకాశం!

### తెలుగు రాష్ట్రాల్లో దంచికొడుతున్న వానలు..



అమరావతి : సెప్టెంబర్‌లో దేశం మొత్తం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాలలో ఉత్తర బీహార్, ఈశాన్య యూపీ, ఈశాన్య భారతదేశంలోని చాలా ప్రాంతాలు, దక్షిణ భారతదేశంలోని అనేక ప్రాంతాలలో వానలు పడే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌తో సహా కొన్ని రాష్ట్రాలు చాలా మిగతా..2లో

## జలమయమైన జాతీయ రహదారులు

### ఏపీ, తెలంగాణ మధ్య రాకపోకలు బంద్



అమరావతి : భారీ వర్షాలకు తెలుగు రాష్ట్రాల్లోని రహదారులు జలమయం అయ్యాయి. ముఖ్యంగా ఏపీ, తెలంగాణ మధ్య రాకపోకలు సాగే జాతీయ రహదారులు నీట మునిగాయి. దీంతో తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. తెలంగాణ, ఏపీ సరిహద్దు రామాపురం వద్ద చిమిర్యాల వాగు పొంగి ప్రవహిస్తుంది. కోదాడ నుంచి వరదనీరు భారీగా ప్రవహిస్తోంది. దీంతో నల్లబండగూడెం వద్ద మిగతా..2లో

# భారీ వర్షాలతో రాష్ట్రం అతలాకుతలం..

- రెండు రోజులుగా తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు
- వరదల కారణంగా జనజీవనం అస్తవ్యస్తం
- వరద సాయంపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం
- వరదల వల్ల చనిపోయిన కుటుంబాలకు ఆర్థిక సాయం రూ. 4లక్షల నుంచి రూ.5లక్షలకు పెంపు



హైదరాబాద్, : తెలంగాణలో గత రెండు రోజులుగా ఎడతెరిపిలేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా వరదనీళ్లే కనిపిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. భారీ వానల కారణంగా రాష్ట్రమంతా అతలాకుతలమైంది. ఈ క్రమంలో వరద సాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. అన్ని కలెక్టరేట్‌లలో కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీనికోసం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో వ్యవస్థను సన్నద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక భారీ వర్షాల సమయంలో అత్యవసర సేవల కోసం రాష్ట్రంలోని ఎనిమిది పోలీస్ బెటాలియన్లకు ఎన్డీఆర్ఎఫ్ తరహాలో శిక్షణ ఇవ్వాలని సూచించారు. కాగా, భారీ వర్షాల కారణంగా పోటెత్తిన వరదల వల్ల చనిపోయిన వారి కుటుంబాలకు ఆర్థిక సాయం రూ. 4 లక్షల నుంచి 5 లక్షలకు పెంచుతున్నట్లు రేవంత్ రెడ్డి ప్రకటించారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వరద నష్టంపై కేంద్రానికి సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే సాయం కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని అన్నారు. జాతీయ విపత్తుగా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రాన్ని కోరాలని చెప్పారు. ఈ క్రమంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించాలని కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం లేఖ రాశారు. వరద ప్రభావిత జిల్లాలు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట కలెక్టర్లకు తక్షణ సాయం కింద రూ. 5 కోట్లు విడుదల చేస్తూ రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇచ్చారు.

## అధికారులెవరూ సెలవులు పెట్టొద్దు

### సీఎం ఆదేశాలు



హైదరాబాద్ : రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం. రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష నిర్వహించారు. 'కలెక్టర్లు, ఎస్పీలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, అధికారులు ఎవ్వరు సెలవులు పెట్టొద్దు అని ఆదేశించారు.అల్ప పీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. శుక్రవారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు , వంకలు ఉప్పంగిప్రవహిస్తున్నాయి.

## ముంపు ప్రాంతాల్లో లోకేష్ పర్యటన!




మంగళగిరి : మంగళగిరి ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గంలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. ఉదయం ఎనిమిది గంటలకే ముంపు ప్రాంతాలకు చేరుకున్న లోకేష్ అధికారులతో కొద్దిసేపు చర్చించారు. ఆ తర్వాత తాడేపల్లి నులకపేటలోని క్వారీ ప్రాంతంలో ఇళ్ళు నీట మునిగిన బాధితులను పరామర్శించారు. బాధితులకు పునరావాసం కల్పించి, మిగతా..2లో

# 69 వేల హెక్టార్లలో పంట నష్టం

- ఏపీలో 13 వేల మంది పునరావాస కేంద్రాలకు తరలింపు
- రైల్వే ప్రయాణికులకు ప్రత్యేక ఏర్పాట్లు
- కృష్ణానదికి వరద ఉద్ధృతి,
- 13 గంటల ఆపరేషన్.. 80 మంది సిబ్బంది




2లో

అమరావతి : ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలోని స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ ద్వారా వరద పరిస్థితులపై హోంమంత్రి వంగలపూడి అనిత సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో భారీ వర్షాల కారణంగా సహాయ పునరావాస కార్యక్రమాల్లో అధికారిక యంత్రాంగం నిమగ్నమైందని మంత్రి తెలిపారు. ఇంత వరకు 294 గ్రామాలకు చెందిన 13,227 మంది ముంపు బాధితులను 100 పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, పోలీసు బృందాలు ముంపు ప్రాంతానికి చెందిన 600 మందిని సురక్షిత ప్రాంతానికి తరలించాయన్నారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల కోసం 5 బోట్లు , 1 హెలికాప్టర్ సిద్ధంగా ఉంచామని మంత్రి అనిత తెలిపారు.ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో 62,644 హెక్టార్లలో వరి పంట, 7218 హెక్టార్లలో ఉద్యానవన పంటలు నీట మునిగాయని హోంమంత్రి అనిత తెలిపారు. రాయనపాడు రైల్వే స్టేషన్ లో తమిళనాడు ఎక్స్ ప్రెస్ ను నిలుపుదల చేసిన కారణంగా ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నయ ఏర్పాటు చేశామన్నారు.

## వినాయక మండపం ఏర్పాటుకు సింగిల్ విండో విధానం

### ఎన్వోసీ కోసం ఇలా దరఖాస్తు చేసుకోండి



అమరావతి : రాష్ట్రంలో వినాయక మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే పోలీస్ శాఖ కూడా ప్రకటనలో పేర్కొంది.రాష్ట్ర ప్రభుత్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసేందుకు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చింది. మిగతా..2లో

# సీఎం రేవంత్ రెడ్డి చేసింది కరెక్ట్..

## హైడ్రా కూల్చివేతలకు నాగబాబు మద్దతు!

హైడ్రా తక్కువ టైంలోనే తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. సినీ, రాజకీయ ప్రముఖులకు చెందిన అక్రమ కట్టడాలను కూడా కూల్చివేస్తూ దూకుడు చూపిస్తోంది.



హైదరాబాద్ :హైదరాబాద్ లోని చెరువులు, నాళాలు ఆక్రమించి ఎందరో అక్రమ కట్టడాలు కట్టారు. దీంతో గత కొన్నేళ్ళుగా హైదరాబాద్ ను వరదలు ముంచెత్తుతున్నాయి. అందుకే ఆ అక్రమ కట్టడాలకు అడ్డు కట్ట వేసి, హైదరాబాద్‌ను వరదల నుంచి కాపాడటమే లక్ష్యంగా హైడ్రాను ఏర్పాటు చేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. హైడ్రా తక్కువ టైంలోనే తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. సినీ, రాజకీయ ప్రముఖులకు చెందిన అక్రమ కట్టడాలను కూడా కూల్చివేస్తూ దూకుడు చూపిస్తోంది. ముఖ్యంగా సినీ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేత హైడ్రా పేరు మారుమోగిపోయేలా చేసింది. ఇక సీఎం రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన ఈ హైడ్రాను తాజాగా మెగా బ్రదర్ నాగబాబు మెచ్చుకోవడం విశేషం.ప్రస్తుతం తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మిగతా..2లో

# ఇవి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వచ్చిన వరదలు: జగన్

- విజయవాడ సింగ్ నగర్ లో పర్యటించిన జగన్
- వరద బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వెల్లడి
- ప్రభుత్వం నుంచి పైసా సాయం అందలేదని విమర్శలు
- వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ



అమరావతి: ఇడుపులపాయలో వైఎస్సార్ కు నివాళులు అర్పించిన అనంతరం వైసీపీ అధ్యక్షుడు జగన్ విజయవాడ వచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ వరద నష్టం వెనుక చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని, వాయుగుండం కారణంగా భారీ వర్షాలు పడతాయని ఈ నెల 28నే వాతావరణ శాఖ చెప్పిందని, కానీ ఆ హెచ్చరికలను చంద్రబాబు సర్కారు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. ఇవి ప్రభుత్వ అలసత్వం వల్ల వచ్చిన వరదలు అని స్పష్టం చేశారు. వరద బాధితులకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎటు చూసినా నీరే కనిపిస్తోందని, బాధితులు ఎక్కడికి వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని... ఒక్కరికి కూడా ప్రభుత్వ ఆర్థిక సాయం అందలేదని మండిపడ్డారు. కనీసం తినడానికి తిండి కూడా లేదని, ఎవరిని కదిలించినా కన్నీరు పెట్టుకుంటున్నారని, వారి కన్నీరు కూటమి ప్రభుత్వానికి కనిపించలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇంతకంటే భారీ వర్షాలు కురిసినా, వాలంటీరు వ్యవస్థ సాయంతో పరిస్థితులను చక్కదిద్దామని చెప్పారు. విజయవాడ సింగ్ నగర్ లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేస్తే ఎలా సరిపోతాయని జగన్ ప్రశ్నించారు. లక్షల సంఖ్యలో వరద బాధితులు ఉంటే, 6 పునరావాస శిబిరాలు ఎలా సరిపోతాయని నిలదీశారు. విజయవాడలో వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చూస్తే, ప్రభుత్వం స్పందించిన తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని విమర్శించారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
మంగళవారం 03-09-2024

## సెప్టెంబర్ నెలలో భారీ వర్షాలు పడే అవకాశం!

మొదటి పేజి తరువాయి

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వరదలు, కొండచరియలు విరిగిపడతాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వర్షాలు దంచికొడుతున్నాయి. మరికొన్ని రోజులు వివిధ రాష్ట్రాల్లో వర్షాలు పడనున్నట్టుగా ఐఎండీ హెచ్చరించింది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఆదివారం కూడా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొండచరియలు విరిగిపడటం వల్ల విజయవాడలో ఐదుగురు సహా ఆంధ్రప్రదేశ్‌లో శనివారం జరిగిన వర్షాలకు సంబంధించిన సంఘటనల్లో పది మంది మరణించారు. తెలంగాణలోని అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. తెలుగు రాష్ట్రాలలో రానున్న రోజుల్లో మరిన్ని వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ఇళ్లలోనే ఉండాలని అధికారులు హెచ్చరించారు.భారత వాతావరణ శాఖ సెప్టెంబర్ 1 ఆదివారం నాడు తెలంగాణలోని అన్ని జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేసింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే సూచన ఉందని తెలిపింది. ఇప్పటికే అధికారులను చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. భారీ వర్షాల కారణంగా మహబూబాబాద్, నారాయణపేట, ఖమ్మం, తదితర జిల్లాల్లో వాగులు పొంగి పొర్లుతున్నాయి. జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బృందాలు హైదరాబాద్‌లో సిద్ధంగా ఉన్నాయి. భాగ్యనగరంలో రెండు రోజులుగా వానలు పడుతూనే ఉన్నాయి.ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయం, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి), రాష్ట్ర సచివాలయంలో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. పొంగిపొర్లుతున్న వాగులను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లా యంత్రాంగం ప్రత్యేకంగా ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో మరో రెండుమూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా.భారీ వర్షాలతో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఐదుగురు చనిపోయారు. ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు కొండచరియలు విరిగిపడిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మరో రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించాలని అధికారులను ఆదేశించారు. ఇక విజయవాడలో పరిస్థితి దారుణంగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా వరదలు ముంచెత్తుతున్నాయి.అల్పపీడనం వాయువ్య దిశగా పయనించి కళింగపట్నం దగ్గర తీరం దాటింది. ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్ల వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, నంద్యాల జిల్లాల్లో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

## జలమయమైన జాతీయ రహదారులు

మొదటి పేజి తరువాయి

జాతీయ రహదారిపైకి వరద నీరు చేరింది. ఈ కారణంగా ఏపీ, తెలంగాణ సరిహద్దు చెక్‌పోస్టు వద్ద భారీగా వాహనాలు నిలిచిపోయాయి.హైదరాబాద్ నుంచి విజయవాడకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద 65వ జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఐతవరం వద్ద జాతీయ రహదారిపై మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మోకాళ్ల లోతులో వరద ప్రవహిస్తుండడంతో అధికారులు వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై వాహనాలు రాకుండా పోలీస్, రెవెన్యూ అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. విజయవాడ వైపు కీసర టోల్ ప్లాజా వద్ద, హైదరాబాద్ వైపు చిలకల్లు టోల్ ప్లాజా వద్ద, విజయవాడ వైపు కీసర టోల్ ప్లాజా వద్ద వాహనాలను నిలిపివేశారు. వరద తగ్గేవరకు హైవేపై వాహనాలను అనుమతించమని అధికారులు వెల్లడించారు. వరద తగ్గిన తర్వాత కాసేపు రాకపోకలు సాగాయి. మళ్లీ మున్నేరు వరద పెరగడంతో మరోసారి రాకపోకలను నిలిపివేశారు.నల్లబండగూడెం వద్ద పాలేరు వాగులో ఆర్టీసీ బస్సు చిక్కుకుంది. బస్సులోని 30 మంది ప్రయాణికులను రెస్క్యూ సిబ్బంది రక్షించారు. రోడ్లపైకి నీరు చేరడంతో విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేశారు.

డోర్నాల-శ్రీశైలం మధ్య రాకపోకలు బంద్

భారీ వర్షాలతో ఆత్మకూరు-డోర్నాల, డోర్నాల-శ్రీశైలం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. ఈ మార్గాల్లో పలుచోట్ల రహదారిపై చెట్లు విరిగిపడ్డాయి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా అధికారులు రాకపోకలను నిలిపివేశారు. భవనాశి వాగు పొంగడంతో ఆత్మకూరు-కొత్తపల్లి మధ్య రాకపోకలు నిలిపివేశారు. ఆత్మకూరు-దుద్యాల, ఆత్మకూరు-వడ్లరామాపురం మధ్య రాకపోకలు బంద్ అయ్యాయి. గుండ్లకమ్మ వాగు పొంగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.హైదరాబాద్ వరంగల్ హైవే రోడ్డుపై రఘునాథ్ పల్లి వద్ద భారీగా వరద నీరు చేరటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి.భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలం వైపు వెళ్లొద్దని నాగర్ కర్నూల్ పోలీసులు హెచ్చరించారు. భారీ వర్షాలకు శ్రీశైలం ఘాట్ రోడ్డులో ఇబ్బందులు ఎదురవుతాయని.. అందుకే ఆ మార్గంలో ప్రయాణించొద్దని నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాండ్ సూచించారు. మరోవైపు శ్రీశైలంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. నల్లమల కొండల మీద నుండి ప్రమాదకర స్థాయిలో వరద నీరు వస్తోంది. శ్రీశైలం ఉత్తర ద్వారం ఉమామహేశ్వరం ఆలయం మీదకు వరద నీరు జాలు వారుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా.. వరద ఉధృతంగా వస్తోందని అధికారులు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా నాగనూల్ వాగులో కొట్టుకుపోయి చిక్కుకున్న వ్యక్తిని.. పోలీసులు సాహసోపేతంగా కాపాడారు.

## ముంపు ప్రాంతాల్లో లోకేష్ పర్యటన!

మొదటి పేజి తరువాయి

ఆహార వసతి కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ని ఆదేశించారు. ముంపు నుంచి మంగళగిరికి శాశ్వతంగా విముక్తి కలిగేలా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణానికి త్వరలోనే ప్రణాళికలు రూపొందిస్తామని బాధితులకు లోకేష్ భరోసా ఇచ్చారు. మంగళగిరి గండాలయ్యపేటలోని కొండ చరియ విరిగిపడి మృతి చెందిన బాధిత కుటుంబాన్ని లోకేష్ పరామర్శించి, ఐదు లక్షల రూపాయల నష్టపరిహారాన్ని వారికి అందించారు. టిడ్కో గృహాలు, రత్నాల చెరువు చేనేత కార్మికులను కూడా పరామర్శించడం లోకేష్ షెడ్యూలులో వుంది. నారా లోకేష్ వెంట వివిధ విభాగాల అధిపతులు అధికారులు కూడా ఉన్నారు.

## వినాయక మండపం ఏర్పాటుకు సింగిల్ విండో విధానం

మొదటి పేజి తరువాయి

ఇంతకు ముందు వినాయక మండపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ, పోలీసుశాఖల నుంచి నిరభ్యంతర (ఎన్‌ఓసీ) పత్రం తీసుకోవాల్సి ఉండేది. దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ప్రజల వెసులుబాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించింది.ఇందులో భాగంగా ప్రజలు 7995095800 మొబైల్ నంబర్‌కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే చాలు, నిరభ్యంతర ఎన్‌ఓసీ పత్రం కోసం అనుసరించాల్సిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. ఆ తరువాత ప్రజలు మ్రుఅవంప్త్రబ్‌ఝుఇ.అవ్ అనే వెబ్‌సైట్ లో గణేష్ మండపం ఏర్పాటు చేసే కమిటీ సభ్యుల వివరాలు, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయంలో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు, వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి.దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ (%ానూ%)కి వెళ్తుంది. ఎస్‌హెచ్‌ఓ ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్ని మాపక శాఖ, విద్యుత్ శాఖల సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మండపం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలంగా ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) జారీ చేస్తారు.అనుమతికి అవసరం అయిన రుసుము వివరాలు తెలియచేస్తారు. ప్రజలు వారికి దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రలో తగిన రుసుమును చెల్లించి, ఆ రసీదును వెబ్‌సైట్‌లో అప్లోడ్ చేసిన తరువాత ఎస్‌హెచ్‌ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర (ఎన్‌ఓసీ) పత్రం జారీ చేస్తారు. ఈ నిరభ్యంతర పత్రాన్ని (ఎన్‌ఓసీ) ప్రింట్ తీసి గణేష్ మండపంలో ఉంచాలి. పోలీసులు వచ్చినప్పుడు క్యూర్ కోడ్‌ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారు.

## సీఎం రేవంత్ రెడ్డి చేసింది కరెక్ట్..

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్ సహా పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా స్పందించిన నాగబాబు.. రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించారు.“వర్షాలు పడి తూములు తెగిపోయి, చెరువులు నాళాలు ఉప్పొంగి పోయి అపార్ట్మెంట్ లకి కూడ నీళ్లు రావడం, కొన్ని సామన్య ప్రాణాలు కూడ బలికావడం చాల బాధకారం వీటికి ముఖ్య కారణం చెరువుల్ని నాళాలని అక్రమ కబ్జా చేసి నిర్మాణాలు చేయడమే. ఇప్పటికైన అర్థమైందా తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చేబట్టిన హైడ్రా కాన్సెప్ట్. సాహసోపేత నిర్ణయాలకు, ప్రశంసనీయమైన పనికి మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని అభినందిద్దాం. ఆయనకు పూర్తి మద్దతుగా నిలుద్దాం. పర్యావరణాన్ని మనం రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది, అదే పర్యావరణాన్ని మనం భక్షిస్తే కచ్చితంగా అది శిక్షిస్తుంది.. కచ్చితంగా...” అంటూ నాగబాబు రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ గా మారింది.

# విజయవాడను చుట్టుముట్టిన వరద

మొదటి పేజి తరువాయి




ఒకేరోజు(శనివారం) 29 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైంది. శుక్రవారం నుంచి విజయవాడలో కుండపోత వర్షం కురుస్తూనే ఉంది. అనేక కాలనీల్లో నాలుగు అడుగుల మేర నీరు నిలిచింది. ఆటోనగర్ నుంచి బెంజి సర్కిల్ వరకు వర్షపు నీరు నిలిచింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఆదివారం కూడా బెజవాడలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో బెజవాడ గజగజ వణికిపోతోంది.విజయవాడ, గుంటూరు నగరాల్లో అనేక కాలనీలు వరద నీటిలో నానుతున్నాయి. అపార్ట్‌మెంట్ల సెల్లార్లలోకి వర్షపు నీరు చేరి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కాలు బయటపెట్టలేని పరిస్థితి నెలకొంది. నగర శివార్లలోని కండ్రిగ వద్ద రహదారిపై భారీగా నీరు నిలవడంతో విజయవాడ-నూజివీడు మధ్య రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నున్న ప్రాంతంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది నివాసాలు నీటమునిగాయి. రైల్వే ట్రాక్ అండర్ పాస్ వద్ద 4 బస్సులు నీట మునగగా క్రేన్ల సాయంతో అధికారులు...బస్సులను బయటకు తీశారు. మైలవరంలో వెలగలేరు గేట్లు ఎత్తివేశారు. దీంతో చుట్టుపక్కల కాలనీల్లోకి వరద నీరు చేరింది. రాజ రాజేశ్వరిపేట వరద నీటిలో చిక్కుకుంది.సరిగ్గా 20 ఏళ్ల తర్వాత విజయవాడ నగరం ముంపునకు గురైంది. వాగులు, వంకలు ఆక్రమణకు గురైతే ప్రకృతి కన్నెర చేస్తుందని మరోసారి రుజువైంది. 20ఏళ్ల క్రితం చేపట్టిన ఆపరేషన్ కొల్లేరు అర్థాంతరంగా నిలిచిపోవడంతో నేడు దానికి మూల్యం చెల్లించుకుంటున్నారు. 20 ఏళ్లలో విజయవాడ నగరం ఊహించని వేగంగా విస్తరించడం, బుడమేరు ప్రవాహ మార్గాన్ని కబ్జా చేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమైంది.విజయవాడ నగరానికి పక్కగా ప్రవహించే కృష్ణానది కంటే నగరం మధ్యలో ప్రవహించే బుడమేరుతో దశాబ్దాలుగా దానికి ముప్పు పొంచి ఉంది. 2005లో చివరి సారి బుడమేరు బెజవాడ పుట్టిముంచింది. 2005 సెప్టెంబర్‌లో వచ్చిన భారీ వర్షాలతో నగరం అతలాకుతలమైంది. విజయవాడ మూడొంతులు ముంపునకు గురైంది. వరదల కారణంగా విజయవాడలో కార్పొరేషన్ ఎన్నికలు సైతం వాయిదా పడ్డాయి. దీనికి ప్రధాన కారణం బుడమేరు ఉగ్రరూపంతో ప్రవహించడమే. రికార్డు స్థాయిలో ఎగువన ఖమ్మం జిల్లా నుంచి వరద ప్రవాహం పోటెత్తడంతో అదంతా విజయవాడను ముంచెత్తింది.తాజాగా బుడమేరు పొంగడంతో సింగ్‌నగర్, చిట్టీనగర్, ఇతర కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రోడ్లపై 5 అడుగుల మేర నీరు నిలిచిపోయింది. దీంతో మంత్రులంతా వరద ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో పాటు మంత్రులు నారాయణ, కొల్లు రవీంద్ర, అధికార యంత్రాంగం వరద ప్రాంతాల్లో పర్యటిస్తూ బాధితులను పరామర్శిస్తున్నారు. నీట మునిగిన కాలనీల్లో జనాన్ని కలిసి ఇబ్బందులను పరిష్కరిస్తున్నారు. వరదలో భయపడొద్దని, అండగా ఉంటామని మంత్రులు భరోసా ఇస్తున్నారు.కృష్ణా నది ఉధృతంగా ప్రవాహిస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 7,69,443 క్యూసెక్కులు ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వాగులు, వంకలు పొంగిపోర్లుతాయని, ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రకాశం బ్యారేజీ దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.అమరావతి ప్రాంతంలో వరద నీరు చేసింది. చాలా ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. కరకట్ట సమీపంలోకి వరదనీరు చేరుతోంది. హైకోర్టు మార్గంలో వరద నీరు చేరింది.విజయవాడలో గత రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. వరద నీటిలో కార్లు, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. 30 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ విలవిల్లాడింది. పాతబస్తీ, బందరు రోడ్డు, ఏలూరు రోడ్డు, జాతీయ రహదారి, ఆటోనగర్ లో భారీ వరద పోటెత్తింది. విజయవాడ సమీపంలోని జాతీయ రహదారుల నీటిలో చిక్కుకుపోయాయి.విజయవాడలోని మొగల్రాజపురం వద్ద శనివారం కొండచరియల విరిగి పడ్డాయి. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. అధికారులు శిథిలాలను తొలగిస్తున్నారు. పడిపోయిన కొండరాళ్లను డ్రిల్లింగ్ చేసి, భారీ క్రేన్లతో శిథిలాల తొలగింపు ప్రక్రియ చేపట్టారు. భారీ వర్షాల కారణంగా కొండ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. మొగల్రాజపురం మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం ప్రకటించింది.విజయవాడలో భారీ వర్షాలకు ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్ లో కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ప్రమాదంలో ప్రొటోకాల్ ఆఫీస్, డోనర్ సెల్ ధ్వంసం అయ్యాయి. ఈ ప్రదేశంలో భక్తులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. భారీ వర్షానికి ఘాట్‌రోడ్‌లో పలుచోట్ల కొండచరియలు విరిగి పడ్డాయి. ముందు జాగ్రత్త చర్యగా అధికారులు ఘాట్‌రోడ్‌ను మూసివేశారు.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో ఏపీలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎక్కడ చూసిన వరద నీటిలో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. విజయవాడలోని బుడమేరు వాగు పొంగటంతో నగర ఔటర్ పరిధిలో ఉన్న రాయనపాడు రైల్వే స్టేషన్ లోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఆరో బెటాలియన్ ఎస్డీఆర్ఎఫ్ రెస్క్యూ టీమ్ రంగంలోకి దిగి సహాయక చర్యలను చేపట్టింది. రాయనపాడులో నిలిచిపోయిన తమిళనాడు ఎక్స్ ప్రెస్ లోని ప్రయాణికులను రక్షించి, విజయవాడ స్టేషన్ కు తరలించారు. ప్రయాణికులను ప్రత్యేక రైలులో తమిళనాడుకు తరలిస్తున్నారు.తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు పెద్ద సంఖ్యలో రైళ్లు రద్దయ్యాయి. శనివారం 20 రైళ్లు రద్దు చేయగా...తాజాగా మరికొన్ని రైళ్లు రద్దయ్యాయి. పలు రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. తాజాగా గోదావరి ఎక్స్‌ప్రెస్ సహా 19 రైళ్లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. భారీ వర్షాలకు పట్టాలపై వరదనీరు చేరడంతో 15 రైళ్లను దారి మళ్లించారు. సికింద్రాబాద్-భువనేశ్వర్ మధ్య నడిచే విశాఖ ఎక్స్‌ప్రెస్ 2 గంటలు

# సంచలన నిర్ణయం..బోటులో వెళ్లిన సీఎం

విజయవాడ: సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు మీ దగ్గర్లే [illegible]టా” అని బాధితులకు సీఎం చంద్రబాబు భరోసా కల్పించారు.వరద పరిస్థితులపై అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు.



ముంపు వివరాలను మంత్రి నారాయణ, కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటించారు. కనకదుర్గ వారధిపై నుంచి కృష్ణా నది ప్రవాహన్ని పరిశీలించారు. చాలా ప్రాంతాల్లో వరద నీరు భారీగా ఉండడంతో బోటులో వెళ్లారు. భద్రతా సిబ్బంది వద్దంటున్నా వినకుండా సీఎం బోటులో వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. మరో 24 గంటల పాటు భారీ వర్షం కురుస్తుందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సీఎం సూచించారు. విజయవాడలో చాలా ప్రాంతాలు నీటిలో మునిగిపోవడం బాధాకరమన్నారు. సహాయ చర్యలు అందించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బోట్లు తక్కువగా ఉన్నాయని చెప్పారు. ఈ రాత్రికి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లోనే ఉంటానని తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ దగ్గరుండి పర్యవేక్షిస్తానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విజయవాడను వరదలు ముంచెత్తిన సంగతి తెలిసిందే. నిన్నటి నుంచి కురుస్తున్న వర్షాలకు టెంపుల్ సిటీ అతలాకుతలమైంది. విజయవాడలో ఏ బస్తీలో చూసినా నీరే కనిపిస్తుంది. ప్రతి రోడ్డు చిన్నపాటి చెరువును తలిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. బుడమేరు వాగు పొంగి గ్రామంపై పడింది. దీంతో విజయవాడ సింగ్ నగర్‌లోని ఇళ్లన్నీ జలమయమయ్యాయి. రోడ్లపై భుజాల వరకు నీళ్లు వచ్చాయి. దీంతో సింగ్ నగర్ వాసులు జల దిగ్బంధంలో చిక్కుకున్నారు. చాలా మంది రోడ్డుపై వరద నీటిలో చిక్కుకున్నారు. అధికార యంత్రాంగం సహాయక చర్యలను అందిస్తోంది. వరద బాధితులను లైవ్ జాకెట్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో భారీ వర్షాలపై ఏపీ సీఎం చంద్రబాబు ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్ష సహాయ చర్యల కోసం జిల్లాకు రూ.3 కోట్ల చొప్పున తక్షణ సాయం కింద విడుదల చేయాలని ఆయన ఆదేశించారు.విజయవాడలో భారీ వర్షం, వరదల పరిస్థితిపై అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకున్న సీఎం చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ సింగ్‌నగర్‌లో పర్యటించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ఆయన సింగ్ నగర్‌కు బయలుదేరి వెళ్లారు. విజయవాడలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంకు చేరుకున్నారు. సింగ్‌నగర్ కాలనీల్లో వరద పరిస్థితిపై అధికారులతో సమీక్షించారు. వరద బాధితులను పరామర్శించారు.విజయవాడ నగరంలో ఇలాంటి విపత్తును ఎప్పుడూ చూడలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బోటులో వెళ్లి సింగ్‌నగర్, తదితర వరద ప్రాంతాలను చంద్రబాబు పరిశీలించారు. భద్రతా సిబ్బంది వద్దంటున్నా వినకుండా సీఎం బోటులో వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. సింగ్‌నగర్ గండి పూడ్చడంపై అధికారులతో మాట్లాడారు. బాధితులందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ “బాధితుల ఇబ్బందులను దగ్గరుండి చూశా. వరదనీరు తగ్గే వరకు పరిస్థితి పర్యవేక్షిస్తా. బాధితులకు వెంటనే ఆహారం, తాగునీరు అందిస్తాం. ఆరోగ్యం బాగాలేని వారిని సమీప ఆసుపత్రులకు తరలిస్తాం. ఎన్టీఆర్ జిల్లాలోని మున్నేరు వాగు ఉగ్రరూపం దాల్చింది. నందిగామ వద్ద పలు లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి. మున్నేరుకు 2.5 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తోంది. నందిగామ-మధిర రోడ్డుపై వరదనీరు, వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగింది.

# 69 వేల హెక్టార్లలో పంట నష్టం

మొదటి పేజి తరువాయి

శనివారం అర్ధరాత్రి రాయనపాడు సాటిలైట్ రైల్వే స్టేషన్ చేరుకున్న తమిళనాడు ఎక్స్ ప్రెస్‌లోని సుమారు 1600 మంది ప్రయాణికులను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి. సృజన ఆదేశాలతో విజయవాడ ఆర్డీవో పర్యవేక్షణలో రెవెన్యూ అధికారులు ప్రయాణికులను సురక్షితంగా విజయవాడ రైల్వే స్టేషన్‌కు తరలించారు.ఎన్డీఆర్ఎఫ్,ఎస్డీఆర్ఎఫ్ బృందాలు వరద ఉధృతి దృష్ట్యా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన ట్రాక్టర్ల ద్వారా,అక్కడ నుంచి 30 ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ద్వారా ప్రయాణికులను సురక్షితంగా విజయవాడ రైల్వే స్టేషన్ కు తీసుకువచ్చారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జిల్లా రెవెన్యూ యంత్రాంగం అల్పాహారం, భోజనం ఏర్పాట్లు చేసింది.కృష్ణా నది ఉధృతంగా ప్రవాహిస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. శ్రీశైలం డ్యాం వద్ద ఇన్ ఫ్లో 3,60,030 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 4,86,715 క్యూసెక్కులు ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నాగార్జునసాగర్ వద్ద ఇన్ ఫ్లో 4,93,782 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 5,75,903 క్యూసెక్కులు ఉన్నాయని పేర్కొంది. పులిచింతల వద్ద ఇన్ ఫ్లో 6,20,900 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 6,75,230 క్యూసెక్కులుగా ఉంది.ప్రకాశం బ్యారేజ్ వద్ద ఇన్ ఫ్లో ,ఔట్ ఫ్లో 7,69,443 క్యూసెక్కులు ఉన్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. వాగులు, వంకలు పొంగిపోర్లుతాయని, ప్రజలు అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.నూజివీడు దగ్గర పెద్ద చెరువుకు భారీగా గండి పడటంతో ఒకేసారి ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చింది. దీంతో వరద నీరు చుట్టుపక్కల గ్రామాలను చుట్టుముట్టింది. ఈ సమాచారం అందుకున్న వెంటనే అధికార యంత్రాంగం, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది రెస్క్యూ ఆపరేషన్ చేశారు. ఎస్పీ కిషోర్ దగ్గరుంచి సహాయక చర్యలు పర్యవేక్షించారు. మంత్రి పార్థసారధి పలు మార్లు ఘటనా స్థలానికి చేరుకొని సమీక్షించారు. అధికారులు సకాలంలో స్పందించటంతో ప్రాణ నష్టం జరగకుండా ప్రజలను కాపాడి పునరావాస కేంద్రాలకు తరలించారు.

## అధికారులెవరూ సెలవులు పెట్టొద్దు

### సీఎం ఆదేశాలు



దీంతో అనేక చెరువులకు గండి పడి వరద ప్రవాహం ఇళ్లలోకి చేరాయి. అంతే కాదు అనేక చోట రహదారులు , రైల్వే ట్రాక్ లు తెగిపోయి రవాణా వ్యవస్థకు ఆటంకం ఏర్పడింది. వాయుగుండం ఆదివారం అర్ధరాత్రి 12.30 నుంచి 2.30 నిమిషాల మధ్య కళింగపట్నం వద్ద తీరం దాటింది. అయినప్పటికి వాయుగుండం కారణంగా ఏర్పడిన భారీ మేఘాలు తెలంగాణ రాష్ట్రంపై విస్తారంగా కమ్ముకొని..చురుగ్గా కదులుతున్నాయి.దీంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు వాయుగుండం ముప్పు పొంచి ఉంది. దీని ప్రభావంతో రాగల 24 గంటల్లో తెలంగాణలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాదు, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల, మహబూబాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు పడతాయని రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం , వరంగల్, హన్మకొండ, జనగామ సహా మిగతా చోట్ల భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శనివారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ మండలం లక్కవరంలో అత్యధికంగా 29.98 సెంటీమీటర్ల వర్షంపాతం నమోదయింది.ఇక రాష్ట్రవ్యాప్తంగా చూస్తే.. మహబూబాబాద్ జిల్లా ఇంగుర్తిలో 29.8 సెంటీమీటర్లు, నర్సింహులపేటలో 29.6 సెం.మీ. , దంతాలపల్లిలో 29.4 సెం.మీ., మరిపెడలో 29.1 సెం.మీ., కురవిలో 28.6 సెం.మీ., చినగూడులో 28.5 సెం.మీ., ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెంలో 29.6 సెం.మీ., సూర్యాపేట జిల్లా మట్టంపల్లిలో 28 సెం.మీ., మద్దిరాలలో 27.7, వరంగల్ జిల్లా పర్వతగిరిలో 26.6 సెం.మీ., వరంగల్ జిల్లా నెక్కొండలో 25.9, సూర్యాపేటలోని మోతెలో 25.9 సెం.మీ., సూర్యాపేట జిల్లా చిలుకూరులో 29.7 సెం.మీ., చొప్పున వర్షపాతం నమోదయింది.

## ఎక్కడా రహస్య కెమెరా కనిపించకపోవడంతో... మంత్రి లోకేష్ షాకింగ్ కామెంట్స్

మంగళగిరి, : గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల వివాదం కేవలం ముగ్గురు-నలుగురు విద్యార్థుల మధ్య గొడవ అని ఆయన కొట్టిపారేశారు మంత్రి నారా లోకేష్. ఎక్కడా రహస్య కెమెరా కనిపించకపోవడంతో ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ కార్యాలయం పూర్తి స్థాయిలో విచారణ జరుపుతోందన్నారు. గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాలు ఏర్పాటు సంచలనంగా మారింది. ఈ ఇష్యూపై రాజకీయ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా మంత్రి నారా లోకేష్ గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాలు ఏర్పాటుపై కీలక వ్యాఖ్యలు చేశారు. అసలు కాలేజీలో సీసీ కెమెరాలు లేవని ఖండించారు మంత్రి నారా లోకేష్.కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో రహస్య కెమెరాలు ఏర్పాటు చేయలేదని మంత్రి నారా లోకేష్ ఖండించారు. ఈ వివాదాన్ని నలుగురు విద్యార్థుల మధ్య వివాదంగా కొట్టిపారేశాడు మంత్రి లోకేష్. ఇంజినీరింగ్ కళాశాలలో ఎక్కడ కూడా రహస్య కెమెరాలు లేవని ఆయన అన్నారు. ఈ అంశాన్ని ఓ వర్గం మీడియా తమకు అనుకూలంగా మార్చుకుంటుందని స్పష్టం చేశారు లోకేష్. కాగా రహస్య కెమెరాల ఆరోపణలకు ఎలాంటి వీడియో ఆధారాలు లేవన్నారు.గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో చెలరేగిన వివాదాన్ని బ్లూ మీడియా సంచలనం చేసేందుకు ప్రయత్నించిందని అన్నారు. వైసీపీకి సన్నిహితంగా భావించే మీడియా సంస్థలను ఆయన ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. ఏ చిన్న సంఘటన జరిగినా సంచలనం చేసేందుకే ఈ మీడియా పనిచేస్తోందని లోకేష్ అన్నారు. నాపై లేనిపోని కుట్రలు చేస్తున్నారని, ఇందుకోసం మీడియా సంస్థలు పని చేస్తుందని చెప్పారు నారా లోకేష్. నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నన్ను టార్గెట్ చేస్తున్నారని లోకేష్నాచెప్పుకొచ్చారు. అయితే తాజా కాలేజీ అంశంపై లోకేష్ మాట్లాడుతూ.. కాలేజీలో ఏం జరిగిందో అంతా మీడియాకు తెలుసని, సంబంధిత వ్యక్తులను అరెస్ట్ చేశామని హెచ్చరించారు లోకేష్.గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల వివాదం కేవలం ముగ్గురు-నలుగురు విద్యార్థుల మధ్య గొడవ అని ఆయన కొట్టిపారేశారు. ఎక్కడా రహస్య కెమెరా కనిపించకపోవడంతో ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ కార్యాలయం పూర్తి స్థాయిలో విచారణ జరుపుతోందన్నారు. ఈ విషయంలో మీడియా కల్పితం మాత్రమేనని, దాచిన కెమెరా చూపించమని అడిగారు మంత్రి లోకేష్. ఈ మేరకు పోలీసులు క్యాంపస్‌లో సోదాలు చేశారని, విద్యార్థులకు రహస్య కెమెరాలు కనిపించలేదని అన్నారు నారా లోకేష్.కాలేజీ హాస్టల్‌లోని బాలికల టాయిలెట్‌లో సీక్రెట్ కెమెరా ఏర్పాటు చేశారన్న ఆరోపణలపై ఆగస్టు 29, 30 తేదీల్లో విద్యార్థుల్లో పెద్దఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి.కొద్ది రోజుల క్రితమే మహిళా మరుగుదొడ్లలో కెమెరాలు అమర్చారని, ఫిర్యాదు చేసినా వార్డెన్, కళాశాల యాజమాన్యం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆందోళనకారులు ఆరోపించారు. ఆగస్టు 30న నిందితుల నుంచి ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆరోపణలపై అదే రోజు విచారణకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఘటనపై దర్యాప్తు చేసేందుకు పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

## పలు వార్డులలో పారిశుద్ధ్య పనులను





మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): మున్సిపల్ కమిషనర్ టి మోహన్ భారీ వర్షాల కారణంగా పలు వార్డులలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించినారు కమిషనర్ మాట్లాడుతూ వెంకట్రావు పేట చెరువు మత్తడి నుండి వచ్చే వర్షపు నీరు విస్డం స్కూల్ వెనుక భాగం ఉపకాల్వ ద్వారా వచ్చే నీటి ప్రవాహాన్ని పరిశీలించి అక్కడి ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించినారు జెసిబి ద్వారా పెద్దనాళాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నామని తెలిపినారు వర్షపు నీరు నిలవకుండా కచ్చ నాళాలు తీసి బయటకు పంపుతున్నామని తెలిపారు రోడ్లపైన గాని మురికి కాలువలలో గాని వర్షపు నీరు ఆగి ఉన్నచో వెంటనే తీసివేయించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశించినారు 12వ వార్డులో పెద్దనాళాలను వర్షపు నీరు వెళ్లటాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నిజాం అశోక్ నరేష్ కృష్ణ లింబయ్య పాల్గొన్నారు



## రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 6 బంగారు పతకాలు,2 కాంస్య పతకాలు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1న హైదరాబాదులో జరిగిన తెలంగాణ స్టేట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీల లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు 6 బంగారు పతకాలు,2 కాంస్య పతకాలు, సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి. రామిరెడ్డి తెలిపారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన వారు జూనియర్స్ విభాగంలో 59 కేజీల విభాగంలో జి నిశాంత్ కు బంగారు పతకం మాస్టర్స్ 1 విభాగంలో 74 కేజీల విభాగంలో ఎస్కే హమీద్ భాషా కు బంగారు పతకం, మాస్టర్స్ 2 విభాగంలో 74 కేజీలు విభాగంలో మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) కు బంగారు పతకం మహిళల జూనియర్స్ విభాగంలో 76 కేజీల విభాగంలో మామిడి భూమిక కు బంగారు పతకం మరియు మణుగూరుకు చెందిన పర్శిక పాండురాజుకు 53 కేజీల కేటగిరీలో క్లాసిక్ మరియు ఏక్విప్పేడ్ లలో 2 బంగారు పథకాలు, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ కు మాస్టర్స్ 1 విభాగంలో, 74 కేజీల విభాగంలో కాంస్య పతకం, 66 కేజీలు విభాగం లో కోమండ్ల వేణు కు కాంస్య పతకం , సాధించినట్లు తెలిపారు. ఈ పోటీలలో బంగారు పతకాలు సాధించిన విజేతలకు వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రెటరీ జీవి. రామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.మల్లేష్, మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి,సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించడం జరిగింది.

## తుఫాన్ హెచ్చరిక ప్రజలు జాగ్రత్త

### పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ విజ్ఞప్తి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): బంగాళాఖాతంలో ఏర్పడ్డ తుఫాన్ ప్రభావం వల్ల తెలంగాణ రాష్ట్రంలో రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో పెద్దకొత్తపల్లి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్ పిలుపునిచ్చారు, గత రెండు రోజుల నుంచి తుఫాన్ ప్రభావంతో రాష్ట్రమంతా విస్తారంగా కురుస్తున్న ఈ వర్షాలు వల్ల ప్రజలు రైతులు తమ తమ వ్యవసాయ పనులతో పాటు ఇతర అత్యవసరపరులు ఉంటే తప్ప బయటకి రావద్దని ఆయన పిలుపునిచ్చారు, ఈ వర్షాలకు కరెంటు వైర్లు, పొంచి ఉన్న విద్యుత్ స్తంభాలు శిథిలావస్థలో ఉన్న పూరి గుడిసెలు మట్టి మిద్దెల వల్ల ప్రమాదం పొంచి ఉందని ఈ విషయం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ముఖ్యంగా అవగాహన లేని నిరక్షరాశులయినా పేద ప్రజలను గుర్తించి ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు రాజకీయ పార్టీల నాయకులు గ్రామాల్లో శిథిలావస్థల ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను ఇతర చోట నివసించే విధంగా సహకరించాలని ప్రజలను చైతన్యం చేయాలని ఆయన కోరారు, ఈ భారీ వర్షాల వల్ల ఎక్కువ శాతం ఆర్థిక స్తోమత లేని అమాయక ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అత్యవసరం ఉంటే 100 ఫోన్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు, నల్లమల్ల అటవీ ప్రాంతం సమీపంలో ఉన్న పెద్దకొత్తపల్లి మండల పరిధిలోని వివిధ గ్రామాల లో పిడుగు పడే ప్రమాదాలు కూడా ఉన్నాయని అందుకే భారీ వర్షాలు పూర్తిగా తగ్గే వరకు రైతులు తమ తమ వ్యవసాయ పొలాలకు ఇతర అవసరాలకు ఎక్కడ వెళ్లకుండా తమ తమ ఇండ్లలో ఉండాలని ఆయన కోరారు, నల్లమల అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామాల ప్రజలను పూర్తిగా చైతన్యం చేయడం జరుగుతుందని మండలంలోని ప్రతి గ్రామంలో ఈ భారీ వర్షాలకు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు గురి కాకుండా పెద్ద కొత్తపల్లి పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ సతీష్ అన్నారు,

## ఆత్మకూరు పోలీసు వారి హెచ్చరిక




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో (గౌతమ్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆత్మకూర్ వెళ్లే ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ విజ్ఞప్తి చేశారు, మదనపూర్ పెద్దవాగు బ్రిడ్జి పైన వరద ఉధృతంగా ప్రవహిస్తున్నందున మదనపూర్, కొత్తకోట వైపు వెళ్లే ప్రయాణికులు రామన్ పాడు బ్రిడ్జి మీదగా మదనాపూర్, కొత్తకోట వైపు వెళ్లవలసిందిగా ప్రయాణికులను కోరడం జరుగుతుంది. మదనపూర్ కొత్తకోట వైపు నుంచి ఆత్మకూరు వైపు వచ్చే వాహనదారులు రామన్ పాడు బ్రిడ్జి మీదుగా ఆత్మకూరు వైపు రావాల్సిందిగా కోరుచున్నాము. బారి వర్షాల వేళ ఈ జాగ్రత్తలు తప్పనిసరి ఉప్పొంగుతున్న నదులు,వాగులు, చెరువులు, కాలువలు, జలపాతాల వద్దకు వెళ్లకండి. చెట్ల కింద, శిథిల భవనాల చెంత, లోతట్టు ప్రాంతాల్లో ఉండకూడదు. మీ వాహనాల కండిషనను, వాటి టైర్ల గ్రిపన్ను చెక్ చేసుకోవాలని ఆయన కోరారు, రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాన్ని పరిమిత వేగంతో నడపాలని సిఐ సూచించారు, ఈ వర్షాలకు తడిసిన కరెంటు స్తంభాలను, కరెంటు తీగలు కింద ఉన్న చెట్లను తాకరాదని తడిసిన చేతులతో కరెంటు స్విచ్ బోర్డులను మరియు వైర్లను తాకరాదు. ప్రజలు పోలీస్ సూచనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరుతున్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఆత్మకూరు సర్కిల్ లోని వివిధ గ్రామాల ప్రజలకు ఇతర ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు,అత్యవసర సమయాల్లో 100 డయల్ కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు,

# పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు!!

### తడిసి ముద్దయిన రాష్ట్రం!!
### భారీ వర్షానికి భారీ ఆస్తి నష్టం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ ప్రభావంతో గత 48 గంటల పాటు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు నాగర్ కర్నూల్ జిల్లా లోని పెద్దకొత్తపల్లి మండలం కల్వకోలు , చెన్నపు రావుపల్లి గ్రామాల మధ్య ఉన్న కల్వకోల్ పెద్ద చెరువు నిండుకుండ లాగా మారి చెరువులో నీటి సామర్థ్యం గంట గంటకు పెరగడంతో అలుగు పోతుంది,





అదేవిధంగా సింగోటం గ్రామ సమీపంలోని సింగోటం చెరువు కూడా ఈ వర్షానికి అలుగు పోతుంది, అంతేకాక కల్వకోల్ నుంచి కొండ్రావుపల్లి గ్రామాల మధ్య వాగు దాటకుండా నిండుకుండ లాగా ప్రవహిస్తుంది, ఇరు గ్రామాల ప్రజలు వెళ్లడానికి మనకి ఇబ్బందులు గురవుతున్నారు, గ్రామాలకు వెళ్లడానికి ఈ వాగు దాటక తప్పదు కానీ భారీ వర్షం కారణంగా కొండ్రావుపల్లి వాగు ప్రవాహంతో రాకపోకలు నిలిచిపోయాయి, అంతేకాక కోడేరు మండలంలోని బావాపల్లి చెరువు కూడా దాటకుండా రాకపోకలకు అంతరాయం కలిగించింది, రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న ఈ వర్షాలు వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఈ భారీ వర్షం ప్రభావం అత్యధికంగా ఉన్నట్లు ఆయా జిల్లాల కలెక్టర్లు ఎస్పీలు ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు, ఈ వర్షాల వల్ల అనేకచోట్ల ఇండ్లు కూలిపోయి ప్రమాదాలు భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలిసింది, ఇప్పటికే ప్రకటించారు, పొంగిపొర్లుతున్న వాగులు వంకలు చెరువులు, నిండు కుండలుగా తలపిస్తూ ఎక్కడ చూసినా గ్రామీణ వర్షపు నీటిలో గ్రామాలు ఇండ్లు చిక్కుకున్నాయి గ్రామాలలో అనేక చోట్ల అపరిశుభ్రత లోపించింది, ఈ వర్షం వల్ల గ్రామాలలో ఎక్కడ చూసినా చిత్తడి,చిత్తడి రోడ్లతో ఇళ్ల మధ్య వర్షపు నీరు చేరడం వల్ల అంటురోగాలు దోమలు ఈగలు, విజృంభిస్తున్నాయి, ప్రజలు ఆందోళన చెందుతున్నారు, మరి ముఖ్యంగా ఈ భారీ వర్షానికి వృద్ధులు చలికి తట్టుకోలేక తల్లడిల్లి పోతున్నారు, గ్రామాలలో పరిశుద్ధ పనులు చేపట్టి వెంటనే గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించాలని వివిధ గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, మరి ముఖ్యంగా నల్లమల్ల అటవీ ప్రాంతానికి సమీపంలో గల నాగర్ కర్నూల్ జిల్లాలోని పెద్దకొత్తపల్లి, తెలకపల్లి, లింగాల, అచ్చంపేట, కల్వకుర్తి, అమ్రాబాద్, వంకేశ్వరం, ఉప్పునుంతల, కొల్లాపూర్, చెంచుతాండాలు గిరిజన గూడాలు లో వివిధ, మండలాలలోని వివిధ గ్రామాలలో ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్నారని జిల్లా వైద్య శాఖ అధికారులు తక్షణమే ఆయా గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను ఆదుకోవాలని పలు డిమాండ్ చేస్తున్నారు, శిథిలావస్థలో ఉన్న పూరి గుడిసెలు మట్టి మిద్దెలలో ప్రజలు నివసించకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు, ఈ వర్షాలకు రైతులు, గొర్రె కాపర్లు వ్యవసాయ పొలంలో చిక్కుకొని 48 గంటల పాటు తిండి నీళ్లు లేక ఆకలితో అలమటిస్తూ రక్షించాలని వేడుకుంటున్నారు, ప్రభుత్వం నష్టపరిహారం అంచనా వేసి బాధితులను ఆదుకోవాలని పంట నష్టపోయిన రైతులకు వెంటనే పంట నష్టపరిహారం ఇన్పుట్ సబ్సిడీ



ఇవ్వాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు, ఇప్పటివరకు ప్రభుత్వం పంటల బీమా పథకం అమలు చేయలేదని ఈ నష్టానికి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని రైతులు అంటున్నారు,

# భారీ వర్షాలకు తెరచుకున్న ఆటోమేటిక్ గేట్లు!!

### ఆసియా ఖండంలో సైఫన్ గేట్లు కలిగిన ప్రాజెక్ట్ సరళ సాగర్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని మదనపూర్ మండలం శంకరంపేట గ్రామ సమీపంలో 1947 సంవత్సరంలో అప్పటి హైదరాబాద్ రాష్ట్రం మిలటరీ గవర్నర్ జె ఎన్ చౌదరి చేత శంకుస్థాపన చేసిన సరళ సాగర్ ప్రాజెక్టు ఆటోమేటిక్ గేట్లు తెరుచుకున్నాయి, ఆసియా ఖండంలోనే మొట్టమొదటి హుడు సైఫన్ స్పిల్ వే డ్యాం వనపర్తి జిల్లాలో నిర్మించడం విశేషం ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం 35 లక్షల రూపాయలను ఖర్చు చేశారు, అప్పటి ఇంజనీర్ పిఎస్ రామకృష్ణ రాజు ఆటోమేటిక్ హుడు సైపన్ స్పిల్ వే తో నిర్మించిన ఈ ప్రాజెక్టు ఈ రాష్ట్రంలోని మొట్టమొదటి ప్రాజెక్టుగా పేరుపొందింది, వనపర్తి సంస్థానాన్ని పరిపాలించిన రాజుల్లో ఒకరైన రెండవ రామేశ్వరరావు కాలంలో సరళ దేవి పేరు మీద ఒక చెరువులో నిర్మించారు నిర్మాణం కోసం అమెరికాలోని కాలిఫోర్నియా ఇంజనీర్ల తో అధ్యయనం చేసి ఆ తర్వాత శంకరంపేటలో ఈ ప్రాజెక్టును నిర్మించారు, సరళ సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 0. 42 టీఎంసీలు కాగా ఈ ప్రాజెక్టు కింద 9 గ్రామాల రైతులు సాగునీరు అందుతుంది, ఈ ప్రాజెక్టు కింద





అజ్జకొల్లు, రామన్పాడు, దంతనూరు, తిరుమలాయపల్లి, నెలివిడి, నర్సింగాపురం, వడ్డే వాటా, చర్లపల్లి, మదనాపురం గ్రామాల రైతాంగానికి సాగునీరు అందుతుంది, సరళ సాగర్ ప్రాజెక్టు దగ్గర లభించిన కొన్ని ఆధారాల ప్రకారం ఈ ప్రాజెక్టు ఎంతో విశిష్టత సంతరించుకున్నది 1947లో కేవలం 35 లక్షలతో చేపట్టిన ఈ ప్రాజెక్టు 19509లో పూర్తి చేశారు, భారీ వర్షాల వల్ల ప్రాజెక్టులకు వచ్చి చేరుతున్న వరద నీటి ప్రవాహంతో ఈ ప్రాజెక్టు గేట్లు ఆటోమేటిక్ గా తెరచుకోవడం విశేషం సైఫన్ సిస్టం కలిగిన ఈ ప్రాజెక్టు రూపకల్పన చేసిన అప్పటి ఇంజనీర్లు కృషి ఫలితంగానే ఇప్పటికీ చరిత్రలో నిలిచిపోయింది, భారీ వర్షాల వల్ల ఇప్పటివరకు సరళ సాగర్ ప్రాజెక్ట్ 2020 సంవత్సరంలో వర్షాకాల సమయంలో సైఫన్ గేట్లు ఆటోమేటిక్ తెలుసుకోవడం మళ్ళీ 2021 వర్షాకాలం ఇదే మాసం సెప్టెంబర్ 7న సైఫన్ గేట్లు తెలుసుకోవడం ఆ తర్వాత 2022 అక్టోబర్ 1న, తిరిగి 2024 సెప్టెంబర్ 1న సరళ సాగర్ సైఫన్ గేట్లు తెలుసుకొని దిగువకు నీటి కల ప్రవహిస్తుంది, ఈ ఆసక్తికరమైన దృశ్యాన్ని చూడడానికి వివిధ గ్రామాల ప్రజలు రైతులు తండోపతండాలుగా ప్రాజెక్టు దగ్గర వచ్చి తిలకిస్తున్నారు, 1960లో మొట్టమొదటిసారి సైఫన్ గేట్లు తెలుసుకున్నట్లు ఆ తర్వాత 1963, 1964, 1967, 1970, 1974, 1981, 1988, 1990, 1991, 2009, 2019, సంవత్సరకాలంలో వర్షాకాలంలో సరళ సాగర్ ప్రాజెక్టు ఆటోమేటిక్ హూడ సైఫన్ స్పిల్ వే తెచ్చుకున్నట్లు అధికారులు తెలిపారు, తిరిగి 2024 సెప్టెంబర్ 1న ఈ గేట్లు తెచ్చుకోవడం పట్ల రైతులు ఆనందం అంతులేకుండా పోతుంది, రైతులకు సాగునీరు పుష్కలంగా ప్రాజెక్టు కింద రావడంతో రైతుల సంతోషం చెప్పలేని అవధులు దాటిపోతుంది, ప్రాజెక్టులు చూడడానికి సూపర్ లు ఎంతగానో ఆకట్టుకుంటున్నారు, ఈ ప్రాజెక్టు గేట్లు తెలుసుకోవడంతో గత రెండు సంవత్సరాల క్రితం మదనాపూర్ వాగు దగ్గర వరద ఉధృతికి నీటిలో కొట్టుకపోయి ప్రాణాలు బలి తీసుకున్న సంఘటనలు దృష్టిలో పెట్టుకొని పోలీసులు ప్రభుత్వం రాజకీయ పార్టీల నాయకులు ముందు జాగ్రత్తగా వనపర్తి నుంచి మదనాపురం వయా ఆత్మకూరు రాకపోకలను నిలిపివేశారు, 2021 -2022 సంవత్సరంలో జరిగిన దురదృష్ట సంఘటనను దృష్టిలో పెట్టుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు, గేట్లు ఆటోమేటిక్ తెరుచుకోవడంతో నేటి ఉధృతి కొనసాగుతుంది, ప్రజలు తగు జాగ్రత్త పాటించాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, మదనాపురం ఎస్ఐ శేఖర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు,

# వైయస్ మరణం ఇప్పటికి చేదు జ్ఞాపకం!!

### ఆరోజు ఏం జరిగింది!!
### తెలుగు ప్రజల గుండెల్లో తిరుగులేని నేత వైయస్ !!
### ఘనంగా 16వ వర్ధంతి వేడుకలు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదానికి గురై మరణించి నేటికీ 16 సంవత్సరాలు గడిచింది, ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో మహానేత ప్రజల మనిషి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న మాజీ ముఖ్యమంత్రి అలనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ కోవిదుడుగా ఎంతో పేరు తెచ్చుకున్న మహానేత 16వ వర్ధంతి వేడుకలు ఘనంగా





వైభవంగా నిర్వహించారు, 2009 సెప్టెంబర్ 2 తారీకు ఇదే సమయానికి ఆ రోజు కూడా రాష్ట్రవ్యాప్తంగా కుండ పోత భారీ వర్షాలు జడివాన కురిసి ఆరోజు 24 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడం జరిగింది, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్తూరు జిల్లాలో జరిగే రచ్చబండ కార్యక్రమానికి బయలుదేరడానికి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ఉదయం 8:34 నిమిషాలకు బయలుదేరారు, అక్కడ నుంచి 35 నిమిషాల ప్రయాణం సాగిన వెంటనే వైయస్ ప్రయాణిస్తున్న చాపర్ రెండు నిమిషాల్లోనే హెలికాప్టర్ తూర్పు వైపు మళ్లీ కర్నూలు జిల్లా వెలుగోడు గ్రామ సమీపంలో దట్టమైన నల్లమల్ల అడవులలో చెట్టును ఢీ కొట్టి హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది, ఈ ప్రమాదంలో అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి తో ఆయన భద్రతా సిబ్బంది ప్రత్యేక కార్యదర్శులు ఈ ప్రమాదంలో



మరణించారు,సెప్టెంబర్ 2న బేగంపేట నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి హెలికాప్టర్ 35 నిమిషాల తర్వాత ఎయిర్ కంట్రోల్ ట్రాఫిక్ ఏ టి సి అధికారులకు సంబంధాలు తెగిపోయాయి, ఎప్పటినుంచి ముఖ్యమంత్రి హెలికాప్టర్ కనిపించడం లేదని రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న వార్తలను చూసిన రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ముఖ్యమంత్రి ఆచూకీ కోసం వేయికళ్లతో ఎదురుచూస్తూ టీవీలకు అతుక్కుపోయారు, 24 గంటలు పాటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హెలికాప్టర్లను రంగంలోకి దింపి నల్లమల్ల అటవీ ప్రాంతం మొత్తం జల్లడ పట్టి 24 గంటల్లోపు అంటే మరుసటి రోజు సెప్టెంబర్ 3 న ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ కర్నూలు జిల్లాకు 40 నాటికల్ మైళ్ళ దూరంలో హెలికాప్టర్ తూర్పు దిశన కుప్పకూలిపోయిందని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన జారీ చేసింది ఆ తర్వాత ఆయన మరణించిన సంగతి వెంటనే కేంద్ర ప్రభుత్వం అప్పటి హెూం శాఖ మంత్రి చిదంబరం ఒక ప్రకటన విడుదల చేశారు, వైయస్ మరణ వార్త తట్టుకోలేక రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి మహానేత వయస్సు మరణ వార్త తట్టుకోలేక రెండు తెలుగు రాష్ట్రాలలో దాదాపు 70 మంది వైయస్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆత్మహత్య చేసుకుని ప్రాణాలు బలి తీసుకున్న సంఘటన దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలనం సృష్టించింది, ప్రజల మనిషిగా ప్రజలకు ఎంతగానో ఆకట్టుకునే విధంగా ఆయన ప్రసంగం ఆయన పరిపాలన చూసి ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాలలో ఆయన అభిమానులు చెక్కుచెదరకుండా ఉన్నారు, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు మాట తప్పకుండా మడమ తిప్పకుండా ఉండే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు, ఒకపక్క రైతులు ,నిరుద్యోగులు, మహిళలు, వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు



వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనను ఇప్పటికి మర్చిపోలేక పోతున్నాను, మానేత వర్ధంతి సందర్భంగా ఎక్కడ చూసినా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి తెలుగు ప్రజలు ఘనంగా నివాళు లర్పించి ఆయన చేసిన సేవలను కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు,

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు!!



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షుడు కొనిదెల పవన్ కళ్యాణ్ గారి పుట్టిన రోజు సందర్భంగా టేకులపల్లి గ్రామపంచాయతీ పరిదిలోని కనకదుర్గమ్మ గుడి మరియు సేవాలాల్ తంత్ గుడిలో కొనిదెల పవన్ కళ్యాణ్ సుఖ సంతోషాలతో ఆయుర్ ఆరోగ్యాలతో నిండు నూరేళ్ళు భగవంతుని కృపాకటాక్షములు వుండాలని పూజలు చేపించి తరవాత ప్రభుత్వ హాస్పిటల్ లోని రోగులకు పండ్లు పంచిన అనంతరం పవన్ కళ్యాణ్ బర్త్ డే కేక్ కట్ చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మండలం పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ తరుపున ధరావత్ సాయి కృష్ణ, గంగారపు శ్రీనివాస్, అజ్మీర సుమన్, వాంకుడోత్ తారాభాయ్, వాంకుడోత్ అనిల్, బానోతు రవితేజ, బానోత్ సురేష్ బోడ గణేష్, ఆమోగొత్ టింకు, బానోత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద నష్టంపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



బయ్యారం,(గౌతమ్ న్యూస్): బయ్యారం మండలంలో గత మూడు రోజులుగా అల్పపీడనం కారణంగా విస్తారంగా బారీ వర్షాలు పడడంతో వాగులు, వంకలు పరివాహక ప్రాంతంలో మండలంలో



బారీగా పంట ,రోడ్లు ,విద్యుత్ నష్టంపై సోమవారం సొసైటి కార్యాలయంలో ఆధికారులతో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండలం వ్యవసాయ, రెవిన్యూ, ఆర్ - బి ,ఇరిగేషన్, విద్యుత్ ,మండల ఎంపిడిఓ, అధికారులతో విడి విడి సమీక్షలు నిర్వహించి ఏమేరకు నష్టం జరింగిందో వెంటనే శాఖ ల వారిగా తగు నివేధికలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.విజయ ,ఎంపిడిఓ దైవాధీనం ,ఎంపిఓ చంద్రమోహన్ స్వామి, వ్యవసాయ అధికారి రాంజీ ,మత్స్య శాఖ ఏడిఏ వీరన్న ,పిఆర్ డిఈ వాసు ,ఐబి ఏఇ శ్రీకాంత్, సీఐ రవి కుమార్, ఎస్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది ని అభినందించిన సి యం. డి





బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం తుఫాన్ ప్రభావం తో ఏడాతేరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణం గా,పాకాల ఏరు ఉధృతంగా ప్రవహిస్తూ,బయ్యారం మండలం జగ్గు తండా గ్రామ పంచాయతీ పరిధి లో ఉన్న బంజారాతండా ను ముంచివేసింది. ఈ ప్రాంతం లో 33 కే. వి లైన్ తెగి విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. ప్రజలకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించి లైన్ ఇన్స్పెక్టర్ సలీం, తన తోటి సిబ్బంది,అనిల్, సురేష్, హనుమాన్ సాగర్, అశోక్, శంకర్, లతో, మరమ్మత్తు చేయించి పలు జాగ్రత్తలు తీసుకొని లైన్ క్లియర్ చేసి విద్యుత్ అందించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న సీ.ఎం డి, ఏ. ఈ, గ్రామ ప్రజలు వారిని అభినందించడం జరిగినది.

## ఘనంగా వైఎస్సార్ వర్ధంతి వేడుకలు



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): నియోజకవర్గ శాసనసభ్యులు గౌ.శ్రీ. కోరం కనకయ్య నాయకత్వంలో టేకులపల్లి బోడు రోడ్ సెంటర్లో దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంట్, ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్మెంట్, ఇందిరమ్మ ఇండ్లు , ఇలా అనేక కార్యక్రమాలు చేసి నేటికీ ప్రజల హృదయంలో సజీవంగా ఉన్న వ్యక్తి డాక్టర్ వైయస్ఆర్ అన్నారు, అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ బుర్ర ధర్మయ్య గౌడ్ ఈద్ గణేష్ మోకాల పోషల్ సంజీవ్ నాయక్ దల్ సింగ్ నాయక్ మధుకర్ రెడ్డి లక్ష్మయ్య దేవనాయక్ కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు మెట్ పల్లి పట్టణం మరియు మండలల లొ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణం ఆరు చెక్కులు మండలం లో ఎనిమిది చెక్కులకు గాను ఆరు లక్షల 28,500 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని పేదలు ప్రైవేటు హాస్పిటల్లో వైద్య చికిత్స నిమిత్తం వెల్లిన వారికి ఖర్చుల్లో కొద్ది పాటు సహాయం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ రూపంలో ఆర్థిక సహాయం చేస్తున్నదని ఇది ప్రతి ఒక్కరూ గ్రహించాలని గత ప్రభుత్వ కంటే అత్యధిక సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు అవుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జట్టిలింగం మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి తుమ్మనపల్లి రాంప్రసాద్, ఆకుల లింగారెడ్డి, కౌన్సిలర్ యా మ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాండ్లు, కొమ్ముల తిరుపతిరెడ్డి, జాకీర్, గూడూరు తిరుపతి, ముఖిం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## సింగరేణి జిఎం దీక్షితులు నీ ఘనంగా సన్మానించిన ఎస్ అండ్ పిసి ఆఫీసర్లు, సిబ్బంది

### ఎస్ ఓ టూ జిఎం జె.వేణుమాధవ్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి జాకీర్ హుస్సేన్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం కార్పొరేట్ ఆధ్వర్యంలో బి.ఆర్. దీక్షితులు, జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) - జనరల్ మేనేజర్(పర్సనల్) ఐ. ఆర్.-పి. యం. గారి పదవీ విరమణ సన్మాన కార్యక్రమము బొకేలు, దండలు, మరియు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమములో బి.ఆర్. దీక్షితులు, జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) - జనరల్ మేనేజర్(పర్సనల్) ఐ. ఆర్.-పి. యం. ప్రతిష్ఠాత్మక సింగరేణి సంస్థలో తేది: 02.04.1990 నాడు ఐ. కె.1 గనిలో వెల్ఫేర్ ఆఫీసర్ ట్రైనీ గా మొదలైన ప్రస్థానంలో జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) - జనరల్ మేనేజర్(పర్సనల్) ఐ. ఆర్.-పి. యం. వరకు వివిధ హోదాలలో, వివిధ ఏరియాలలో తాను సాధించిన విజయాలను పుణఃశ్చరణ చేసుకోవడం జరిగినది. ఆర్. కె.1 ఏ. గనిలో 1800 మంది ఉద్యోగుల సర్వీసు రికార్డుల నిర్వహణ, వారి ఈపిఆర్ డేటాను 100% ఖచ్చితత్వంతో క్రమబద్ధీకరించడం, భూపాలపల్లి ప్రాంతంలో 100 కు పైగా సేవా కార్యక్రమాలు నిర్వహించి కంపెనీ ఉద్యోగుల పిల్లలకు, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు పొందేలా చేయడంలో తన పాత్ర ప్రశంసించదగినదని, దాని వల్ల వరసగా 03 సంవత్సరాలు వరసగా ఉత్తమ సేవా అవార్డు పొందడం జరిగినదని, రామగుండం-1 ప్రాంతంలో రెండు సంవత్సరాలపాటు పర్సనల్ విభాగాధిపతిగా సేవలందించడం జరిగినదని, రిక్రూట్ మెంట్ సెల్ లో తన పదవీ కాలంలో పైనాన్స్, ఈ-యం, మెడికల్, పర్సనల్, లీగల్, సర్వే విభాగాలలో దాదాపు 5000 పోస్టులను సకాలంలో భర్తీ చేయడంలో తనపాత్ర, 665 దీర్ఘకాలిక యస్. టి. బ్యాక్ లాగ్ పోస్టులను ఎటువంటి వివాదాలు లేకుండా భర్తీ చేయడంలో తన మార్గదర్శకత్వం అత్యంత ప్రశంసనీయమైనదని, ఎగ్జిక్యూటివ్ ఎస్టాబ్లిష్ మెంట్ సెల్ లో డి. పి. సి. లను విజయవంతంగా పూర్తి చేశారని, జనరల్ మేనేజర్ (సెక్యూరిటీ) గా ఏరియాలలో సి. సి. కెమేరాలను ఏర్పాటు చేయించి, కేబుల్ దొంగతనాల నివారణ కోసం సెంట్రల్ స్క్రాప్ యార్డుల ఏర్పాటు చేయించడం, అందుకని ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయించడం, సెక్యూరిటీ సిబ్బంది విధి విధానాలకోసం ప్రత్యేక మార్గదర్శకాలను రూపొందించడం జరిగినదని, తదుపరి ఏక కాలంలో జనరల్ మేనేజర్(సెక్యూరిటీ), జనరల్ మేనేజర్(పర్సనల్) ఐ. ఆర్.-పి. యం. - జనరల్ మేనేజర్ (పర్సనల్),వెల్ఫేర్-ఆర్.సి గా మూడు బాధ్యతలను నిర్వహించడం జరిగినదని, తన హయాంలో సింగరేణి సంస్థలో మొదటిసారిగా అత్యంత పారదర్శకతతో ఎగ్జిక్యూటివ్, నాన్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకోసం కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ నిర్వహించడం జరిగినదని, ఈ ప్రయాణంలో అంకితభావం, నిబద్ధతతో పని చేస్తూ, ప్రతి దశలోనూ విజయం సాధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో బి.ఆర్. దీక్షితులు, జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) - జనరల్ మేనేజర్(పర్సనల్) ఐ. ఆర్.-పి. యం. మాట్లాడుతూ, సెక్యూరిటీ సిబ్బంది చేసిన ఈ సన్మానం తన జన్మతాంతం తీపి గుర్తుగా ఉంటుందని, తాను తన 34 సంవత్సరాల సర్వీసులో సంస్థ ఏ బాధ్యత అప్పజెప్పిన ఆ పనిని పూర్తి అంకిత భావంతో నిర్వహించానని, వృత్తిని దైవంగా భావించి విధులు నిర్వహించానని, మీరందరూ కూడా అదేవిధంగా విధులు నిర్వహిస్తూ, సంస్థ ఆస్థులు కాపాడాలని కోరారు. జె, వేణుమాధవ్,ఎస్వో టూ జి. యం.(సెక్యూరిటీ), యండి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి జనరల్ మేనేజర్(సెక్యూరిటీ) - జనరల్ మేనేజర్(పర్సనల్) ఐ. ఆర్.-పి. యం. తో తమకున్న అనుబంధాన్ని వివరించారు. అనంతరంజనరల్ మేనేజర్(సెక్యూరిటీ) - జనరల్ మేనేజర్(పర్సనల్) ఐ.ఆర్.-పి. యం.గారిని ఓపెన్ టాప్ జీపులో పుల్లింగ్ అవుట్ సెరామనీ నిర్వహించడం జరిగినది.

## ప్రజలు అద్దైర్యపదొడ్డు నష్టనివారణ చర్యలు ప్రారంభించాం

### రోడ్లు, విద్యుత్ పునరద్దరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

### ప్రభుత్వ అధికారులతో పాల్వంచ రూరల్ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కూనంనేని.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): పాల్వంచ : భారీ వర్షాలకు ముంపుగురై ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రజలు అదైర్యపడొద్దని యుద్ధ ప్రాతిపదికన నష్టనివారణ చర్యలు చేపట్టామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలో వర్షాలు, వరదలకు ముంపుకు గురైన ఉల్వనూరు, మందెరకలపాడు, మల్లారం, కిన్నెరసాని, రాళ్ళవాగు, యానంబైలు ప్రాంతాలను సోమవారం కూనంనేని సందర్శించారు. మండల తహశీల్దార్, ఎంపిడీవో, నీటిపారుదల, వ్యవసాయ, అటవీశాఖ, విద్యుత్, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. మందెరకలపాడు వంతెనకు గండి ఏర్పడటంతో సుమారు ఏడుపూర్లకు రాకపోకలు స్తంబించడంతో స్పందించిన కూనంనేని అధికారులను ఆదేశించడంతో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించారు. వరద ఉధృతితో నిరుచేరి ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను పరామర్శించి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు, బాధితులకు పరిహారం చెల్లించేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామాలను సందర్శించిన సందర్భంలో దెబ్బతిన్న రోడ్లను, విద్యుత్ లైన్లను తక్షణమే పునరుద్దరించాలని అధికారులను ఆదేశించారు. వరదతాకిడికి దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ముందస్తు సమాచారం అందించినప్పటికి గ్రామీల సందర్శనకు గైర్హజరైన వ్యవసాయ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ రోడ్లు, విద్యుత్ పునరుద్ధరణపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, పంటల నష్టంపై వ్యవసాయ అధికారులు తక్షణమే సర్వేచేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించినట్లు తెలిపారు. పాల్వంచ రూరల్లో జరిగిన ముంపు పరిస్థితులను గుణపాఠంగా తీసుకొని భవిష్యత్తులో ఎలాంటి నష్టం వాటిల్లకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంటంతో అధికారులు క్షేత్రస్థాయి సమీక్షలో ఉండాలని, కార్యాలయాలకు పరిమితమై ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టివేయవద్దని సూచించారు. పర్యటనలో కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె. సాబీర్ పాషా, జిల్లా నాయకులు ముత్యాల విశ్వనాధం, వి.పూర్ణచందర్రావు, ఏ. సాయిబాబు, బండి నాగేశ్వర్రావు, రాహుల్, నాగరాజు, మన్నెం వెంకన్న, ఆదినారాయణ, అన్నారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు నాగసీతారాములు, బరపటి వాసుదేవరావు, ఎర్రంశెట్టి ముత్తయ్య, తహశీల్దార్ వివేక్, ఎంపిడీవో కె. విజయభాస్కర్, ఎంపీవో బి.నారాయణ, ఇరిగేషన్ శాఖ అధికారి దేవదాస్, చంద్రశేఖర్, రాథోడ్, విద్యుత్ శాఖ డీఈ నందయ్య, ఏఈ రవీందర్, పిఆర్డీఈ రామకృష్ణ, ఆర్అండ్ అధికారి డి.నాగేశ్వర్రావు, వ్యవసాయ శఋఖ అధికారి శంభోశంకర, శఋూంతి, రూరల్ ఎస్ఐ సురేష్, అటవీశాఖ అధికారి కృష్ణయ్య తదితరులు ఉన్నారు.

## బయ్యారం మండలంలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి సీతక్క

### ఎవరు అధైర్య పడవద్ధు.అన్నీ విధాలుగా అదుకుంటాం.

బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం వరదల వల్ల నష్టమైన ప్రతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.శనివారం అర్ధరాత్రి కుండపోత వర్షం కురవడంతో మండలంలోని పాఖాల ,పందిపంపుల వాగులు ,వర్షాలకు



రామచంద్రాపురంలో జెన్నారపు బాస్కర్ ఇంటి గోడలు కూలి పోవడంతో వారి కుటుంబాలను పరామర్శించి,ఇళ్ళు కూలిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని భరోసా కల్పించి ,ఆ



కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.అనంతరం అల్లిగూడెం సమీపంలో పందిపంపుల వాగును పరిశీలించి బ్రిడ్జి ఖానాలలో చెత్త జామ్ కావడంతో వరద నీరు ఆటంకంతో వెంటనే చెత్తను తొలగించాలని ఇరిగేషన్ డీఈ కృష్ణను మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి విలేఖరులతో మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి అకాల వర్షంతో మూడు జిల్లాల్లో చాలా నష్టం జరిగిందని అన్నారు. తక్షణ సహాయం కింద మహబూబాబాద్ జిల్లాకు 5 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు.వరదల వల్ల నష్ట పోయిన రైతులు వ్యవసాయ అధికారులు గిరిజన, గిరిజనేతర వ్యత్యాసం లేకుండా సర్వే చేయాలని అధికారులను అదేశించారు. మహబూబాబాద్ జిల్లా సిఎం రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ రాలేదని ,షెడ్యూల్ వస్తే మీడియా తెలియ చేస్తామని తెలిపారు.అనంతరం సుద్ద రేవు గ్రామ సరిహద్దుల్లో పంది పంపులలో లేవల్ బ్రిడ్జి ఎత్తు పెంచాలని స్థానికులు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య,



ఎంపి బలరాం నాయక్ ,సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్య



ప్రవీణ్ నాయక్, ముసలయ్య,వెంకటపతి , తిరుమల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ,ఇతర మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మర్రికుంట చెరువులోని పూజలు చేసిన మాజీ మంత్రి

### టిఆర్ఎస్ హయాంలో చెరువుల అభివృద్ధి



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా వరుణ దేవుడు కరుణించి విస్తారంగా వర్షాలు కురిపించడంతో నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు,వాగులు జలకళతో నిండుకున్నాయి.మర్రికుంట చెరువును సందర్శించిన మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చెరువు అలుగు దగ్గర గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించారు ఆప్రాంత ప్రజలు మాజీమంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఒకనాడు ఈ చెరువు శిధిలమై అన్యాక్రాంతమై కంపచెట్లతో నిండుకోనీ ఉండేది అని మీ కృషివల్ల చెరువు చుట్టూ కరకట్ట నిర్మితమై సుందరమైన కట్టనిర్మాణంతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసి కట్టమీదుగా పట్టణానికి రహదారి ఏర్పాటు చేశారు అని అన్నారు.చెరువు పునరుద్ధరణతో దిగువ ప్రాంతాలు ముంపుకు గురికాకుండా ఉంది అని చెబుతూ నిరంజన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,మండల పార్టీ అధ్యక్షులు మాణిక్యం,సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,సంపత్ కుమార్ రెడ్డి,ఎర్రుల.తిరుపతయ్య,చిట్యాల.రాము, దేవర్ల.నరసింహ, మర్రికుట.శ్రీను, నాగేంద్రము,బాబు నాయక్ తదితరులు పాల్గొన్నట్లు టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ నందిమల అశోక్ తెలిపారు.



## పంజాబ్ గడ్డలో హెల్త్ క్యాంప్ నిర్వహించిన రామావరం పి హెచ్ సి

### 8వ వార్డ్ కౌన్సిలర్ కంచర్ల జములయ్య, పి హెచ్ సి డాక్టర్ రాము.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తున్నందున సోమవారం పంజాబ్ గడ్డ 8 వ వార్డులో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి కౌన్సిలర్ ప్రజలకి వర్షాల వల్ల మలేరియా, డెంగు, టైఫాయిడ్, జలుబు, దగ్గు వ్యాపించకుండా ప్రజలకి హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి మందులు ఇప్పిచ్చిన కౌన్సిలర్ కంచర్ల జమలయ్య క్యాంపు లొ చెకప్ చేయించుకొని అనంతరం మాట్లాడుతూ పంజాబ్ గడ్డ ప్రజలు హెల్త్ క్యాంపని సద్వినియోగం చేసుకొని చెకప్ చేయించుకొని మందులు తీసుకోవాల్సిందిగా ప్రజలను కోరారు ఇంకా రానున్న రోజుల్లో పంజాబ్ గడ్డ ప్రజలకి ఎలాంటి జబ్బులు వ్యాపించకుండా నెలకొకసారి హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకి మందులు ఇప్పిచ్చే విధంగా ప్రయత్నం చేస్తానని కంచర్ల జమలయ్య హెల్త్ క్యాంపులో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో 14 నెంబర్ పి హెచ్ సి డాక్టర్ రాము, శ్రీనివాస్ మరియు ఏఎన్ఎం ఆశాలు అదేవిధంగా మాజీ కౌన్సిలర్ పాటి మోహన్రావు, చప్పిడి కోటేశ్వరరావు, సత్యనారాయణ, అంగన్వాడీ టీచర్లు భాగ్య, బస్తీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హెల్త్ క్యాంపు జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## 6 న కాచనపల్లి లో జిల్లా జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలు

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.మహిధర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అద్వర్యం లో ఈ నెల 6 వ తేది ఉదయం 9 గంటల కు జిల్లా జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటిలు, ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ హైస్కూలు గర్ల్స్ గ్రౌండ్స్ ,కాచనపల్లి, గుండాల మండలం లో నిర్వహిస్తామని భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె .మహిధర్ తెలిపారు .ఈ ఎంపికల, 14 ,16 ,18 మరియు 20 సంవస్త్రలా లొపు బాలబాలికలకు 60 మీటర్లు ,100 మీటర్లు,200 మీటర్లు,400 మీటర్లు,600 మీటర్లు,800 మీటర్లు పరుగు పందెం ,లాంగ్ జంపు ,షాట్ పుట్ అంశాలలో పోటిలు ఉంటాయని ,విజేతలకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరిస్తామని ,ఈ పోటిలలో ప్రతిభ చూపినవారిని 19 వ తేదీ ఉస్మానియా యూనివర్సిటీ స్టేడియం ,హైదరాబాద్ లో జరుగు రాష్ట్ర జానియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ పోటీలకు పంపుతామని తెలిపారు.కావున జిల్లా లొని అథ్లెట్లు ఈ నెల 6 న ఉదయం 8 గంటల కు కాచనపల్లి లో అథ్లెటిక్ కోచ్ జె.నాగరాజు కు రిపోర్టు చేయలని, వివరాలకు జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ను 8328616737 సంప్రదించాలి అని తెలిపారు .

## రాష్ట్రంలో భారీ వర్షం, వరదల వలన నష్ట నివారణకు పనులు వెంటనే చేపట్టాలి

### ఏఐకేఎంఎస్ డిమాండ్




బయ్యారం **(గౌతమ్ న్యూస్):** రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన ఊర్లు ఏర్లు అన్ని ఏకమై వేలాది గ్రామాలు జలదిగ్బంధనానికి గురయ్యాయి.24 గంటల్లోనే 9.87 సెంటీమీటర్ల సగటు వర్షపాతం నమోదయింది. ఇప్పటికి వరకు అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం 18 మంది వరదల్లో చిక్కుకొని మృతి చెందారు. అనేకమంది గల్లంతయ్యారు. వారి ఆచూకీ ఇంకా తెలియ రావడం లేదు. రోడ్లు, రైల్వే లైన్లు ధ్వంసమై రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. రైళ్లు బస్సులు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వర్ష బీభత్సం వలన వ్యవసాయ రంగం కుదేలైంది. రాష్ట్రంలో 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం సంభవించింది. రాష్ట్రవ్యాప్తంగా 220కి పైగా చెరువులు తెగిపోయాయి.వేలాది ఎకరాల పంటభూములు కోతకు గురవటంతో పాటు పొలాల్లో ఇసుక మేటలు పెట్టి సేద్యానికి పనికి రాకుండా పోయాయి. ప్రధానంగా మహబూబాబాద్, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హనుమకొండ, జనగాం, ఉమ్మడి నల్గొండ, నాగర్ కర్నూల్, మహబూబ్ నగర్ లాంటి జిల్లాల్లో భారీగా పంట నష్టం సంభవించింది. మరో రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రజానీకం తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ప్రకృతి విపత్తుగా పరిగణించి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టాలి. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు 25 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందించాలి.పశువులు, కోళ్లు కోల్పోయిన వారి నష్టానికి తగిన పరిహారం అందించి ఆదుకోవాలి. తెగిపోయిన చెరువులు కుంటలను గండ్లు పడిన కాలువలను వెంటనే మరమ్మతులు చేయించాలి. నష్టపోయిన పంటల వివరాలను రికార్డు చేసి తగిన నష్టపరిహారాన్ని అందించాలి. వరద కోతకుగురైన,ఇసుక మేటలు వేసిన భూములు సాగులోకి తెచ్చుకొనేందుకు ఆర్థిక సహకారం అందించాలి. రాష్ట్రంలో తక్షణమే పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలి. ఇంకా వర్షం, వరద ప్రమాదం పొంచి ఉన్నందున ముందస్తుగానే తగిన సహాయక చర్యలు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తున్నది. తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు మామిడాల బిక్షపతి గౌని ఐలయ్య డిమాండ్ చేశారు .



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు



బయ్యారం**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి ,కొత్తపేట వైయస్సార్ 15వ వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పి ఎస్ ఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి కాంగ్రెస్ పార్టీకి వైఎస్ఆర్ చేసిన కృషి వివరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ ప్రమాదానికి గురై మరణించి నేటికీ 15 సంవత్సరాలు గడిచింది రెండు తెలుగు రాష్ట్రాలలో మహానేత ప్రజల మనిషిగా గుండెల్లో గూడు కట్టుకున్న మహానేత రాజకీయ కోవిదుడుగా ఎంతో పేరు తెచ్చుకున్న మహానేత 2009 సెప్టెంబర్ రెండో తారీకు రాష్ట్ర వ్యాప్తంగా కుండపోత భారీ వర్షాలు కురిసిన రోజు చిత్తూరు జిల్లా జిల్లాలో జరిగే రచ్చబండ కార్యక్రమానికి సెప్టెంబర్ 2న బేగంపేట నుంచి బయలుదేరిన ముఖ్యమంత్రి హెలికాప్టర్ 35 నిమిషాల తర్వాత ఎయిర్ కంట్రోల్ ట్రాఫిక్ ఏటీసీ అధికారులకు సంబంధాలు తెగిపోయాయి ముఖ్యమంత్రి హెలికాప్టర్ కనిపించడం లేదని రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న వార్తలను చూసిన తెలుగు రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి ఆచూకీ కోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తూ టీవీలకు అతుక్కుపోయారు 24 గంటల పాటు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హెలికాప్టర్లు రంగంలోకి దింపి నల్లమల అటవీ ప్రాంతం మొత్తం జల్లెడ పట్టి మరుసటి రోజు సెప్టెంబర్ 3న ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హెలికాప్టర్ కర్నూలు జిల్లా 40 మైళ్ళ దూరంలో హెలికాప్టర్ తూర్పు వైపు మళ్లీ కర్నూలు జిల్లా వెలుగోడు గ్రామ సమీపంలో దట్టమైన నల్లమల్ల అడవుల్లో చెట్టును ఢీ కొట్టి హెలికాప్టర్ ప్రమాదానికి గురి , అయిందని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో జారీ చేసింది .ఆ తరువాత ముఖ్యమంత్రి మరణించిన సంగతి వెంటనే కేంద్ర ప్రభుత్వం అప్పటి హెూం శాఖ మంత్రి చిదంబరం ఒక ప్రకటన విడుదల చేశారు వైయస్ మరణ వార్త తట్టుకోలేక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైయస్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు 70 మంది చనిపోయారు ముఖ్యమంత్రి ఉన్న రోజుల్లో ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు మాట తప్పకుండా మడిమె తిప్పకుండా ఉండే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు రైతులు నిరుద్యోగులు మహిళలు ప్రజలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలనను ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నారు జోహార్ రాజన్న జోహార్లు రాజన్న అంటూ మన మధ్య లేకపోవడం బాధాకరమైన విషయం అని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు వద్లమూడి సురేష్, వేల్పుల శ్రీనివాస్, నాయిని శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి సీతారామరెడ్డి, బొమ్మకంటి రాంబాబు, గట్టు శ్రీను, ప్రభాకర్ రెడ్డి, అన్నపూర్ణ, రామ్మూర్తి, బోడ సాయి, వెంకటపతి, సంతోష్, కృష్ణ, బాలరాజు, శ్రీను, చల్ల సురేష్, రామయ్య, భూక్యా కృష్ణ, భద్రయ్య సతీష్ సంతోష్ . కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ రెడ్డికి ప్రధాని మోడీ ఫోన్!

### అప్రమత్తంగా ఉండాలని సూచన



న్యూఢిల్లీ**(గౌతమ్ న్యూస్):** తెలంగాణ లో వరద తీవ్రత ఎలా ఉందంటూ ప్రధాని నరేంద్రమోడీ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ఫోన్ చేసి రాష్ట్ర స్థితిగతులను ఆరా తీశారు. రాష్ట్రంలో వరద పరిస్థితులు, జరిగిన నష్టాన్ని ప్రధాని మోడీ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షం, వరదలతో వాటిల్లిన అపార నష్టాన్ని ప్రధాని దృష్టికి సీఎం రేవంత్ తీసికెళ్లారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తక్షణ సహాయక చర్యలను, తీసుకున్న జాగ్రత్తలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రధాని మోడీకి వివరించారు.ఖమ్మం జిల్లాలో ఎక్కువ నష్టం సంభవించినట్లుగా ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ముందస్తు చర్యలతో ప్రాణనష్టం సంభ వించకుండా అప్రమత్తంగా వ్యవహరించిన రాష్ట్ర ప్రభు త్వ యంత్రాంగాన్ని ప్రధాని మోడీ అభినందించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సేవలందించే హెలీకాప్టర్లను పంపిస్తామని ప్రధాని మోడీ హామీని చ్చారు. కేంద్ర ప్రభుత్వం తరపున అవరసమైన వరద సహాయక చర్యలను చేపట్టనున్నట్లు ప్రధాని మోడీ స్పష్టం చేశారు.

## నా కుమారుడు మందా రాకేష్ చావుకు కారణమైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కి ఫిర్యాదు చేసిన తండ్రి మంద వెంకటేశ్వర్లు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : నా కుమారుడు మంద రాకేష్ చావుకు కారణమైన డాక్టర్ ఇరుకు బాబురావు డాక్టర్ జయ డాక్టర్ సీతారాం ప్రసాద్ లపై హత్య కేసు నమోదు చేయాలి, వారిని వెంటనే అరెస్టు చేయాలి, అమృత క్రిటికల్ కేర్ హాస్పిటల్ సీజ్ చేయాలని రాకేష్ తండ్రి మంద వెంకటేశ్వర్లు మరియు దళిత సంఘాలు ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కి దళిత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు అందజేయడం జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీకి చెందిన మంద వెంకటేశ్వర్లు కుమారుడు మంద రాకేష్ 25 ఏళ్ల బిటెక్ విద్యార్థి నడుచుకుంటూ శ్రీ అమృత క్రిటికల్ కేర్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి వెళ్ళగా డాక్టర్ ఇరుకు బాబురావు రక్త పరీక్షలు నిర్వహించి డెంగ్యూ జ్వరంతో మీ అబ్బాయి బాధపడుతున్నాడని హాస్పిటల్లో అడ్మిట్ చేయించుకుని మూడు రోజుల్లో నా కుమారుడికి ఎటువంటి ట్రీట్మెంట్ అందించకుండా చంపి నా కుమారుడ్ని శవం రూపంలో నాకు అందించడం జరిగిందని దీనిపై నేను స్థానిక కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో గతంలో ఫిర్యాదు చేయడం జరిగింది కలెక్టర్ ఒక నిపుణుల కమిటీ వేశారు ఆ నిపుణుల కమిటీ మొత్తం డాక్టర్ ఇరుకు బాబురావు హాస్పిటల్ డాక్టర్ ఇరుకు బాబురావు వైద్యం వల్ల నిర్లక్ష్యం వల్ల నా కుమారుడు చనిపోయాడని ఆ కమిటీ రిపోర్ట్ తేల్చి చెప్పింది నేను ఇచ్చిన ఫిర్యాదు పై కమిటీ పూర్తిగా క్షుణ్ణంగా పరిశీలించి డాక్టర్ ఇరుకు బాబురావుది పూర్తి నిర్లక్ష్యపు ట్రీట్మెంట్ అని తేల్చి చెప్పడం జరిగిందని అసలు డెంగ్యూ జ్వరానికి డాక్టర్ బాబురావు ట్రీట్మెంట్ ఇచ్చే అర్హత లేదు అని కమిటీ తేల్చి చెప్పిందని డెంగ్యూ జ్వరం వస్తే ఏం డి ట్రాపికల్ మెడిసిన్ ఎండి జనరల్ మెడిసిన్ చేసిన నిపుణులైన డాక్టర్లచే డెంగ్యూ జ్వరానికి క్రిటికల్ డెంగ్యూ జ్వరానికి ట్రీట్మెంట్ అందించాలని ఇలా నా కుమారుడు చావుకి కారణమైన డాక్టర్ బాబురావు పై హత్య కేసు నూతన చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులను నమోదు చేయాలని మందా రాకేష్ తండ్రి మంద వెంకటేశ్వర్లు కొత్తగూడెంలో సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ని కలిసి తన బాధను మొత్తం వివరించడం జరిగింది తనకు అన్యాయం జరిగిందని దయచేసి న్యాయం చేయాలని కొత్తగూడెంలో వైద్యవృత్తిని దైవంతో సమానంగా నిర్వహించాలని వ్యాపార దృక్పథంతో వ్యాపార ధోరణితో కాకుండా లాభాపేక్ష లేకుండా నిర్వహించాలని పేద నిరుపేద ప్రజల ప్రాణాలు కాపాడాలని నా కొడుకు మరణంతోనే డెంగ్యూ మరణాలు ఆగి పోవాలని ఇంకొకరు ఎవరు కూడా అన్యాయంగా నిర్లక్ష్యపు వైద్యం వల్ల చనిపోకూడదని పోలీసులు అలా డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని ఎస్పీ కి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మరియు దళిత ప్రజా సంఘాల ప్రతినిధి బృందం ఎస్పీ కి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయడం జరిగింది అలా ఎస్పీ ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని బాధితుడు మంద వెంకటేశ్వర్లు ఎస్పీ ని విన్నవించుకోవడం జరిగింది ఎస్పీ ని కలిసిన వారిలో మాదిగ చర్మకారుల సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూసపాటి శ్రీనివాస్ తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్, దళిత సంఘాల నాయకులు మంద హనుమంతు, చదలవాడ సూరి, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం కలెక్టరేట్ : సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.

### గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు..

జూలూరుపాడు మండలం మాచినపేట గ్రామానికి చెందిన బి.ప్రవీణ్ అమ్మానాన్నను చిన్నప్పుడే చనిపోయినందున ఇంటర్ వరకు చదువుకున్న తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అట్టి దరఖాస్తును పరిశీలించి జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ కు ఎండార్స్ చేశారు. రుద్రంపూర్ కు చెందిన జోగు చంద్రావతి వికే -7 వల్ల తమ ఇల్లు కూల్చివేశారని, 100 గజాల స్థలం ఇచ్చారని, ఇల్లు కట్టుకునేందుకు ఇందిరమ్మ ఇల్లు పథకంలో అవకాశం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దరఖాస్తును పరిశీలించిన కలెక్టర్ హౌసింగ్ శాఖకు ఎండార్స్ చేశారు. పాల్వంచ నవభారత్ పాఠశాల, గాంధీ నగర్ ఏరియా చెందిన విద్యార్థులు స్థానికులు తమ ఏరియాలో కోతులు బెడద అధికంగా ఉందని వీటి విషయంలో, తాము ఇబ్బందులు పడుతున్నామని వినతిపత్రం అందజేయగా దరఖాస్తును పరిశీలించి సంబంధిత మున్సిపల్ శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. చర్ల మండలం ఎర్రంపాడు, కిష్టారాంపాడు, బూరుగుపాడు గ్రామాలకు చెందిన మూల ఆదివాసీలు కొందరు రాజ్యాంగ పరంగా ఇస్తున్న ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు తమకు నిలిపివేశారని, అన్యాయం జరుగుతుందని హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు తమకు కోయ కుల ధ్రువీకరణ పత్రాలు పునరుద్ధరించాలని కలెక్టర్ కోరగా సంబంధిత శాఖ అధికారులకు ఎండార్స్ చేశారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ ఎస్ఆర్ టి ఏరియా కు చెందిన పూసల రఘు వికే-7 మైన్ వల్ల తమ ఇళ్లను అధికారులు కూల్చివేశారని,గంగా హుస్సేన్ బస్తీలో 100 గజాల స్థలాన్ని కేటాయించారని అందుకు సంబంధించి తమకు ఇల్లు కట్టుకోలేము కాబట్టి ఐదు లక్షల ఆర్థిక సాయం ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇప్పించాలని కలెక్టర్ ను కోరారు. సంబంధిత దరఖాస్తును పరిశీలించి కలెక్టర్ హౌసింగ్ శాఖకు ఎండార్స్ చేశారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డీఆర్డీఓ విద్యా చందన,వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## రైతుల ఆదాయం పెంచేందుకు 14 వేల కోట్లతో ఏడు కొత్త పథకాలు!!



### కేంద్ర క్యాబినెట్ లో ఆమోదం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్):** వ్యవసాయం దాని అనుబంధ రంగాల సమాగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలతో ఏడు కొత్త భారీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది సోమవారం జరిగిన కేంద్రం క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు, రైతుల ఆదాయం రెట్టింపు చెయ్యాలని లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వ్యవసాయ రంగానికి సంబంధించి క్యాబినెట్ ఆమోదించింది, ఇందులో 2817 కోట్లతో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్, 3979 కోట్లతో క్రాఫ్ సైన్స్ పథకాలు ఉన్నాయి, రైతులు ఆదాయం పెంచడమే లక్ష్యంగా ఈ సమగ్ర కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు పరిశోధన అధ్యయనం వ్యవసాయ రంగా డిజిటలైజేషన్ తోపాటు ఉద్యాన పంటలు, పాడి పరిశ్రమ అభివృద్ధిపై ఈ కార్యక్రమాల ద్వారా ప్రధానంగా కేంద్రీకరిస్తుందని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది, 2047 సంవత్సర నాటికి వాతావరణ మార్పులను తట్టుకునే విధంగా రైతులను సిద్ధం చేసేందుకు ఆహార భద్రతను సాధించేందుకు ఆరు కీలక అంశాలలో పరిశోధన అధ్యయనం నూనె గింజలు, పంటల అభివృద్ధి, వాణిజ్య పంటలు మెరుగుపరచడం చీడ పీడల పై పరిశోధనలు ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది, వ్యవసాయ విద్యారంగానికి బలోపేతం చేసేందుకు నిర్వహణ సోషల్ సైన్స్ కోసం 2,291 కోట్లు ను ఖర్చు చేసేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది, 2020 నూతన విద్యా విధానానికి అనుగుణంగా వ్యవసాయ పరిశోధన విద్యను ఆధునికరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇందుకోసం 2817 కోట్లతో డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ కోసం కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది, ఇందులో అగ్రీ స్టాకు, కృషి డెసిషన్ సపోర్ట్ సిస్టం అనే రెండు కీలకంశాలు ఉన్నాయి, పశుసంపద ఆరోగ్యం వాటి ఉత్పత్తి 1702 కోట్లతో మరో కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది, ఉద్యానవ పంటల అభివృద్ధికి 860 కోట్లను కేటాయించింది, కృషి విజ్ఞాన కేంద్రాల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా 700 పై చిలుకు కృషి విజ్ఞాన కేంద్రం అభివృద్ధి కోసం మరో 1202 కోట్ల రూపాయలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు, అదేవిధంగా నేచురల్ రిసోర్స్ మేనేజ్మెంట్ నిర్మాణ కోసం 1115 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర మంత్రివర్గం క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నది కానీ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా రైతాంగ సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని ఇప్పటికే పీఎం కిసాన్ సమాన్ నిధి ఆర్థిక సహాయం 2000 నుంచి పెంచకుండా కేంద్ర ప్రభుత్వం రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తూ కాలయాపన చేస్తుందని విమర్శలు వస్తున్నాయి, డిజిటల్ ఇండియా పేరుతో ప్రపంచ దేశాలలో అగ్రగామిగా మన దేశం ముందంజలో ఉందంటూ ప్రసంగాలు చేయడం తప్ప దేశంలోని అత్యంత వెనుకబడ్డ తెలంగాణ రాష్ట్రానికి న్యాయంగా ఇవ్వవలసిన నిధులు ఇవ్వకుండా అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తుందని ఇప్పటికే ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి, కేంద్ర ప్రభుత్వం ప్రతి కార్యక్రమం కూడా 2047 సంవత్సరం నాటికి ఈ దేశాన్ని ప్రపంచ చిత్రపటంలో అభివృద్ధి చెందిన దేశంగా చూపిస్తామని ప్రసంగాలు చేయడం తప్ప ఆనాటి వరకు ఈ దేశం లో తిండి గింజలు పేదరికం కటిక దారిద్రం రూపుమాపడం ఎందుకు సాధ్యం కాదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, కేవలం కాలయాపనతో కేంద్ర ప్రభుత్వం ఈ దేశంలో ప్రధానంగా రైతాంగం నిరుద్యోగ సమస్యపై నిర్లక్ష్యం వహిస్తుందని ఇప్పటికైనా రైతుల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేసి నిధులు విడుదల చేసి చిత్తశు ద్ధి చాటుకోవాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు,

# ఈనెల 6న జరిగే ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు

## వ్య. కా. సం. నేత ధనుంజయ నాయుడు వెల్లడి



సూర్యాపేట (గౌతమ్ న్యూస్): ఈనెల ఆరవ తేదీన సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తన సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు ఆ సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వెల్లడించారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయం ధర్మ భిక్షం భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో..... కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారం చేపట్టిన దగ్గర నుంచి రోజు రోజుకు నిత్య జీవితావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయని,, కానీ రైతు పండించిన పంటకు మాత్రం గిట్టుబాటు ధర లభించడం లేదని, ఎన్డీఏ సర్కారు పూర్తిగా కార్పొరేటు శక్తులకు అనుకూలంగా మారిందని, ప్రజా ఉద్యమాలు నిర్మించడం ద్వారానే నరేంద్ర మోడీ అవసరిస్తున్న విధానాలను వెనక్కి కొట్టగలుగుతామని ఆయన అభిప్రాయపడ్డారు గత మూడు రోజులుగా జిల్లా వ్యాపితంగా కురుస్తున్న వర్షాలకు అనేక రోడ్లు తెగిపోయాయని కాలువలు తెగిపోయాయని పొలాల్లో ఇసుక మేట వేసిందని రైతాంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, గత రెండు సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు లేవని కనీసం తాగేందుకు కూడా నీరు దొరకలేని పరిస్థితి ఏర్పడిందని ఈరోజు అతివృష్టి వల్ల వేసిన నాట్లు పూర్తిగా జలమయంఅయ్యాయని పత్తి చేలు పూర్తిగా మునిగిపోయాయని అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామాలలో వ్యవసాయ అధికారుల చేత సర్వే చేయించి ఎకరానికి 25వేల నష్టపరిహారం అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. వర్షాలతో తెలంగాణ మొత్తం అతలాకుతలమైతే మంత్రులు చోద్యం చూస్తూ ఉన్నారని విమర్శలు వెల్లు వెత్తుతున్నాయని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి సంబంధిత మంత్రులను శాసనసభ్యులను అధికారులను అప్రమత్తం చేయాలని ఆయన కోరారు ఆరవ తేదీన సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పర్యటనలో బైక్ స్కిడ్.. మంత్రి పొంగులేటికి స్వల్ప గాయాలు



ఖమ్మం(గౌతమ్ న్యూస్): ఖమ్మం జిల్లా రూరల్ మండలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. జలగంనగర్, కేబీఆర్ నగర్, టెంపుల్ సిటీ, నాయుడుపేట వరద ముంపు బాధితులను పరామర్శించారు. ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ కాలనీలోని వరద బాధితులను పరామర్శించడానికి టు వీలర్‌పై వెళ్లారు. ఈ క్రమంలో బైక్ ఒక్కసారిగా స్కిడ్ అయి పడిపోయారు. వెంటనే ఆయనను భద్రతా సిబ్బంది క్యాంప్ ఆఫీస్‌కు తరలించి ఫస్ట్ ఎయిడ్ చేశారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# గీత కార్పొరేషన్ కు చైర్మన్ ను వెంటనే నియమించాలి

## మోకుదెబ్బనాయకులు రమేష్ గౌడ్ డిమాండ్



నర్సంపేట(గౌతమ్ న్యూస్): కల్లుగీత కార్పొరేషన్ కు చైర్మన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు సేఫ్టీ మోకులు (కాటమయ్య రక్షణ కవచాలు )పంపిణీ చేయడం హర్షనీయమని, అదే విదంగా ప్రతి గీత కార్మికునికి అందించాలన్నారు. తాటి, ఈత వనాలను పెంచడానికి ప్రభుత్వం భూమిని కేటాయించి ప్రోత్సహించాలన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా నందనం గ్రామంలో 2023 జులై 29 న అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం 7 కోట్ల నిధులతో నీరా ప్రాసెసింగ్ యూనిట్ నెలకొల్పిందని ఆయన పేర్కొన్నారు. పనులు పూర్తయి ఏడాది గడుస్తున్నా ప్రారంబానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గం లోని సర్వాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలోని కొమ్ము గుట్ట ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. ఇప్పటికైనా గౌడ కులస్తులు రాజకీయాలకు అతీతంగా ఐకమత్యంతో పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సొల్లేటి సారయ్య గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రధానకార్యదర్శి బుడిగె మల్లేష్ గౌడ్ ,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందిన చంటి ముదిరాజ్



హైదరాబాద్(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలకు , సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్




థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.. హైదరాబాదులో సోమవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అందించారు.సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విధ్యారులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఇవన్నీ గమనించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ విశ్లేషకులు దాదాపు 3 సం"లు విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టాకు సరైన అర్హుడని ప్రకటించారు. హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్,ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురాస్రవంతి,కిషోర్ వర్మ,సృజన,గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా పోస్టర్ ను ఆవిష్కరించిన రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట(గౌతమ్ న్యూస్): నర్సంపేట పట్టణానికి చెందిన మిత్రుడు ఉమాపరమేశ్వర్ దర్శకత్వంలో, ప్రొడ్యూసర్ గా ఎడ్ల రవితేజ కాంబినేషన్ లో నిర్మించిన చిత్రం "లాస్ట్ డ్రైవ్ విత్ ఫస్ట్ క్రష్ "సినిమా పోస్టర్ ను భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా౹౹ఎ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో మంది యువకులలో అనేక రంగాలలో టాలెంట్ ఉన్నా, వారిని ప్రోత్సహించే వారు లేక వారి టాలెంట్ బయటికి రావడం లేదు. నర్సంపేట నియోజకవర్గంలో ఎవరికైతే ఏ రంగంలో టాలెంట్ ఉందో వారిని ప్రోత్సహించి వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఆర్టీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు డాక్టరేట్



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాల లో సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండియా చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్( యు.ఎస్.ఎ )విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.. హైదరాబాదులో సోమవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్



అందించారు.సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విధ్యారులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఇవన్నీ గమనించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ (యు.ఎస్.ఎ )విశ్లేషకులు దాదాపు 3 సం"లు విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టాకు సరైన అర్హుడని ప్రకటించారు ,హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్, ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురాస్రవంతి,కిషోర్ వర్మ,సృజన,గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.





### ఆర్టీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ కు డాక్టరేట్

రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాల లో సామాజిక ఉద్యమాలకు నాయకత్వం వహించి పేద విద్యార్థులు అభ్యున్నతి కోసం పాటుపడిన సోషల్ యాక్టివిస్ట్ చంటి ముదిరాజ్ కు సోషల్ సర్వీస్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. చంటి ముదిరాజ్ ఎన్నో సంవత్సరాలుగా ఎన్జీవోలో పనిచేస్తూ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను గుర్తించి డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ యు.ఎస్.ఎ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండియా చంటి ముదిరాజ్ చేసిన సంఘ సేవ, సామాజిక సేవకు గుర్తించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్( యు.ఎస్.ఎ )విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.. హైదరాబాదులో సోమవారం జరిగిన కార్యక్రమంలో చంటి ముదిరాజ్ కు డాక్టరేట్ అందించారు.సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండే చంటి ముదిరాజ్ ప్రతి ఒక్కరికీ మానవ దృక్పథంలో తనవంతు సాకారం చేస్తూనే ఉంటారు. అటు ఆర్టీఐ సంస్థతో విధ్యారులకు విద్య పరంగా, ప్రజలకు, మహిళలకు అనేక రంగాల్లో సహాయాలు అందిస్తున్నారు. ఇవన్నీ గమనించిన డే స్ప్రింగ్ థియోలాజికల్ యూనివర్సిటీ టెక్సాస్ (యు.ఎస్.ఎ )విశ్లేషకులు దాదాపు 3 సం"లు విశ్లేషించి గౌరవప్రదంగా ఆయనకి డాక్టరేట్ పట్టాకు సరైన అర్హుడని ప్రకటించారు ,హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన స్నాతకోత్సవం పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన సేవలను గుర్తించి డాక్టరేట్ ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ అవార్డు పొందడం పట్ల ఆయన అభిమానులు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్,ఆర్టీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సురాస్రవంతి,కిషోర్ వర్మ,సృజన,గుండెల రాయుడు తదితరులు పాల్గొన్నారు.


# చలో ఇందిరా పార్క్, సింహ గర్జనను జయప్రదం చేయండి

## సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరపత్రం ఆవిష్కరణ సేవాలాల్ సేన



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేంద్రంలోని మార్వడి సత్రంలో జరిగిన సేవాలాల్ సేన పదోవ ఆవిర్భవ కరపత్ర ఆవిష్కరణ చేశారు. సెప్టెంబర్ 09 తేదీన, హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే గిరిజన సింహ గర్జన సభను తెలంగాణ గిరిజన బిడ్డలు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని, ఈ కొత్త ప్రభుత్వాన్ని మన గళం, మన బలం, మన ఐకత్వం, మన రిజర్వేషన్ల, మన పేదరికం, మన కష్టం, మన పవర్ చూపించేవిధంగా కదిలి రావాలని కోరారు. గిరిజనులకు అన్ని రంగాల్లో గిరిజనులకు సమానత్వం ఇవ్వాలి, గిరిజనులకు 12%రిజర్వేషన్ లు కల్పించాలని, జీవో నెంబర్ 33 ను రక్షిస్తూ ఉన్న రిజర్వేషన్ ను కాపాడాలని, అకాల భారీ వర్షాలకు నష్ట పోయిన గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15 న ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని, మానుకోట కోర్టు అవరణలో బంజారా బిడ్డ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జటోత్ ఠాను నాయక్ విగ్రహాని ఏర్పాటు చేయాలని, ప్రొఫెసర్ భద్రునాయక్, భారీ వర్షానికి బలి అయిన బంజారా బిడ్డ యువ శాస్త్రవేత్త అశ్విని బాయి లకు నివాళులు అర్పించిన సేవాలాల్ సేన. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ సేవాలాల్ వెంకన్న నాయక్, జాతీయ నాయకులు దరావత్ మోతిలాల్ నాయక్, రాష్ట్ర నాయకులు మాలోత్ సురేష్ నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందులాల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాదవత్ రాంబాబు నాయక్, జిల్లా కోశాధికారి బా దాము నాయక్, జిల్లా కార్యదర్శి బాణోత్ నరేందర్ నాయక్, సోషల్ మీడియా ఇన్చార్జి బోడ సుమన్ నాయక్, జిల్లా ప్రచార కార్యదర్శి బనోత్ రెడ్యా నాయక్, ఉద్యోగ సేన నాయకులు అజ్మీర కొటేశ్వర్ రావు నాయక్, కార్మిక సేన జిల్లా కార్యదర్శి ధరవత్ శంకర్ నాయక్, పట్టణ అధ్యక్షులు ధరవత్ శ్రీను నాయక్, పట్టణ ఉపాధ్యక్షులు భూక్యా అనిల్ నాయక్, పట్టణ ప్రధాన కార్యదర్శి బోడ దిలీప్ నాయక్, ఆటో యూనియన్ అధ్యక్షులు రవి నాయక్, కృష్ణ నాయక్, మహా బాద్ మండల అధ్యక్షులు బాణోత్ మంగిలాల్ నాయక్, కోతగూడ మండల అధ్యక్షులు బోడ సుమన్ నాయక్, ఇస్లవత్ వీరన్న నాయక్, అజ్మీరా సునీల్ నాయక్, విద్యార్థి సేన నాయకులు భూక్యా రాంబాబు నాయక్, ఆటో యూనియన్ అధ్యక్షులు బాణోత్ రవి నాయక్, చొక్క తండా అధ్యక్షులు గుగులోత్ కృష్ణ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు పాల్గొన్నారు

# మానుకోట జిల్లాలో హాలో సెక్షన్లను ప్రారంభోత్సవం చేసి, మెడికల్ క్యాంపును సందర్శించిన

## తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద ని ఆహ్వాన పలికిన మహబూబాబాద్ జిల్లా జడ్జిలు జిల్లా ఇన్చార్జ్ ప్రధాన జిల్లా న్యాయమూర్తులు డి.రవీంద్రశర్మ, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి యూ.తిరుపతి లు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో బిపి, షుగర్ టెస్టులు చేయించుకున్నారు. శ్రీ సత్య లయన్స్ క్లబ్ హైదరాబాద్ %౦% బేరా సొసైటీ వారు నిర్వహించిన ఉచితం మెడికల్ క్యాంపులో డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద కి



కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం బ్లడ్ డొనేట్ చేసిన వారికి ప్రశంస పత్రాలు అందించారు. అనంతరం జిల్లా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. తదనంతరం జిల్లా కోర్టు అన్ని సెక్షన్లను సందర్శించారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ నందు ప్రత్యేకంగా మహిళా న్యాయవాదులకు ప్రత్యేక కంప్యూటర్ గదిని ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద, మహబూబాబాద్ జిల్లా



ఇన్చార్జ్ ప్రధాన జిల్లా న్యాయమూర్తులు డి.రవీంద్రశర్మ, సీనియర్ సివిల్ జడ్జి సురేష్, జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి యూ.తిరుపతి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, పి.పి చిలకమర్రి వెంకటేశ్వర్లు, చీఫ్ అడ్మినిస్టేటివ్ ఆఫీసర్, లయన్స్ క్లబ్ మాజీ జిల్లా అధ్యక్షులు పీవీ ప్రసాద్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు ప్రముఖ డాక్టర్ బానోత్ నెహ్రూ రాథోడ్, బొబ్బిలి శెట్టి రామకృష్ణ, జిపిలు, ఏజీపీలు, వెంకన్న, నూతన్, కోర్టు ఉద్యోగులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## పాలకుల వైఫల్యాల వల్లే ప్రజలకు ఇబ్బందులు

గ్రామాల్లో తక్షణమే హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలి

ఎంసిపిఐ(యు) పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



నర్సంపేట((గౌతమ్ న్యూస్): పాలకుల వైఫల్యాల వల్లే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముందస్తు ప్రణాళిక లేకుండా తమ ఇష్టానుసారం దోచుకోవడమే పరమావధిగా పాలన కొనసాగిస్తున్నారని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు కదిలి ప్రభుత్వ యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎంసీపీఐ(యు) దుగ్గొండి మండల సమావేశం మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్ అధ్యక్షతన గిర్నిబావిలోని ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో అతివృష్టి అనావృష్టి సంభవించినప్పుడు ప్రజలను కాపాడుకునే విధంగా ప్రణాళిక రూపొందించడంలో పాలకులు నిర్లక్ష్య వహిస్తూ వైఫల్యం చెందుతున్నారని ఈ క్రమంలో ప్రజలు ప్రాణ నష్టం, పంట నష్టం, ఆస్తి నష్టంతోపాటు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వాలు మారిన ప్రజల తలరాతలు మాత్రం మారడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గత మూడు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలతో వివిధ ప్రాంతాలలో పేదల కాలనీలు గిరిజన ప్రాంతాలు గ్రామాలు నీటితో దిగ్బంధనంగా మారాయని పలుచోట్ల చెరువులు కుంటలు కాలువలు ఉధృతంగా ప్రవహిస్తూ జనజీవనానికి ఆటంకంగా పరిణమించాయని రైతుల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణమే స్పందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ఇప్పటికైనా ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ఈ క్రమంలో గ్రామ గ్రామాన హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిల్వ ఉన్న మురికి నీటిని వర్షపు నీటిని తొలగించి దోమలు ఈగలు క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలని కోరారు. పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి అధికార యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని తద్వారా ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు నాగెల్లి కొమరయ్య డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు మండల నాయకులు బుడిమే సురేందర్ డాక్టర్ గటికె కోటేశ్వర్ బత్తిని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ వరద బాధితుల కోసం డ్రోన్ల ద్వారా ఆహారం పంపిణీ




విజయవాడ (గౌతమ్ న్యూస్): విజయవాడలో ఇరుకు ప్రాంతాల్లో ఉన్న వరద బాధితులకు డ్రోన్ల ద్వారా ఆహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. డ్రోన్ల ద్వారా ఫుడ్ ప్యాకెట్లు ఇచ్చే విధానాన్ని కలెక్టరేట్లో సీఎం చంద్రబాబు పరిశీలించారు. 8-10 కేజీల వరకు ఫుడ్, మెడిసిన్, నీటిని డ్రోన్ల ద్వారా సరఫరా చేసేందుకు అధికారులు సన్నద్ధమం అవుతున్నారు. ఎంత వీలుంటే అన్ని ఫుడ్ డెలివరీ డ్రోన్లు సిద్ధం చేసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

## అకాల వర్షానికి పత్తిరైతు పరేషాన్



ఖానాపురం(గౌతమ్ న్యూస్): తెల్ల బంగారంగా పిలువబడే పత్తి పంట రైతులు తెల్లముఖాలు వేసుకునే విధంగా మారింది. కొన్నేండ్లుగా పత్తి పంట సాగు ద్వారా లాభపడుతున్న రైతుకు ఈ ఏడాది నష్టాలు వచ్చే ప్రమాదముందని పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట సాగు సమయంలో ఆశాజనకంగా ఉన్న వర్షాలు ప్రస్తుతం ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తుండడంతో కాయలు వేసిన పత్తి నేలమట్టమయ్యింది. ఖానాపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బోళ్ళ భిక్షపతి ఏకరం కౌలు భూమిలో పత్తి పంటను సాగుచేశాడు. విత్తనాలు ,పురుగు మందులకు అప్పులు చేసి పంటకు పెట్టుబడి పెట్టాడు. కురుస్తున్న భారీ వర్షాలతో పూత,కాపుకు వచ్చిన పత్తి నేలకొరిగింది.దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతు భిక్షపతి అందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు పంట నష్టం పై సర్వే జరిపి ప్రభుత్వానికి నివేదిక అందించి రైతులను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## కాళోజీ కళాక్షేత్రం పనులను త్వరితగతిన పూర్తి చేయండి

ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి



హనుమకొండ(గౌతమ్ న్యూస్): ఈ నెల 9వ తేదీన కాళోజీ కళాక్షేత్రం ప్రారంభోత్సవం నాటికి అన్ని పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను నగరం మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా



కాళోజీ కళా క్షేత్రంలోని వివిధ విభాగాలను సందర్శించి వాటి గురించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి మాట్లాడుతూ కళాక్షేత్రంలోని ఏవైనా అదనపు పనులు ఉంటే నాలుగు రోజుల్లోగా పూర్తిచేయాలన్నారు. సెప్టెంబర్ 9 వ తేదీ నాటికి ప్రారంభోత్సవానికి అంతా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులకు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సూచించారు. వీరి వెంట పిఓ అజిత్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## తెలంగాణకు తప్పిన భారీ వాన గండం.. కానీ



**హైదరాబాద్, :** తెలంగాణకు భారీ వాన గండం తప్పినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో క్రమంగా వాయుగుండం బలహీన పడుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. తూర్పు విదర్భ - రామగుండం దగ్గర వాయుగుండం కేంద్రీకృత మైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. రాగల 12 గంటల్లో పూర్తిగా వాయుగుండం బలహీన పడనున్నట్లు, ఈ నేపథ్యంలో తెలంగాణలో నేడు పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపటి నుంచి రాబోయే ఐదు రోజుల తెలంగాణ రాష్ట్రంలో మోస్తరు వర్షాలు కురుస్తాయని, హైదరాబాద్‌లో నేడు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రానికి ఎల్లో అలెర్ట్ జారీ చేసింది ఐఎండీ.. పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, మెదక్, కామారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## జనసేన అధినేత ఆంధ్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా

# యాదగిరి గుట్ట 'గిరి' ప్రదక్షణ చేసిన వరంగల్ జనసైనికులు



వరంగల్ (గౌతమ్ న్యూస్): జనసేనాని ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా యాద'గిరి' ప్రదక్షణకు శ్రీకారం చుట్టారు. జనసేనా నాయకులు మరియు జనసైనికులు. పవన్ కళ్యాణ్ జన్మదినం అంటే కులమతాలకు అతీతంగా పూజలు నిర్వహిస్తుంటారు. అన్నదానాలు రక్తదానాలు మొదలైన సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటారు అభిమానులు. కానీ వరంగల్ కి చెందిన జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు మాత్రం ఇందుకు భిన్నంగా చేస్తుంటారు ప్రతిసారి.ఓసారి స్వాతంత్రం కోసం పోరాడిన సమరయోధులకు మరియు వారి కుటుంబీకులకు సన్మానించారు. మరో మారు దేశం సరిహద్దు రక్షకులైన ఆర్మీ జవాన్లను వారి కుటుంబీకులను సత్కరించారు. మరో మారు పేదవారికి మరియు ద్విచక్ర వాహనం నడిపే రైతులకి శిరస్త్రావం పంపిణీ చేశారు. రక్తదానము అన్నదానము వరద బాధితులకు కోవిడ్ సమయంలో మేడారం జాతరలో అందులకు అవిటి వారికి అనాధలకు వృద్ధాశ్రమాలలో దావాఖానాలలో ఇలా ఎన్నో అవసరాల తీర్చుతూ సామాజిక కార్యక్రమాలు చేస్తుంటారు. వరంగల్ జనసైనికులు అందరికంటే ముందుంటారు అందరికీ ఆదర్శంగా ఉంటుంటారు. అలాంటిదే ఈ 'గిరి'ప్రదక్షణ కూడా. ఈ సందర్భంగా జనసేన జిల్లా నాయకులు గోళ్ళ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఈరోజు యాదగిరి ప్రదక్షిణను ఓ సిటీ వరంగల్ నుండి జెండా ఊపి ప్రారంభమైనది.బస్సు మరియు కార్లతో ఓ సిటీ వరంగల్ నుండి వందలాదిగా బయలుదేరిన భారీ ర్యాలీ. యాదగిరి గుట్టలో ఘనస్వాగతం పలికిన జి ఎం ఆర్ బృందావన్ డైరెక్టర్ పూర్ణచందర్ రావు మరియూ భువనగిరి జిల్లా జనసేన నాయకులు మామిడాల రమేష్, యాదగిరి గుట్ట జనసేన నాయకులు నరేష్ మరియు జనసైనికులు. ఈ సందర్భంగా గోళ్ళ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జోరు వానను సైతం లెక్క చేయక తమ నాయకుడి కోసం వచ్చాం అన్నారు. తమ సంకల్పం గట్టిది అయితే ఏదయినా సాధించ వచ్చు అని నిరూపించాం అన్నారు.మా సంకల్ప బలం ముందు వర్షం కూడా వెనక్కి తగ్గింది శ్రీ లక్ష్మీ నరింహస్వామి ఆశీస్సులతో అంతా సవ్యంగా జరిగింది.శ్రీ లక్ష్మీ నరసంహస్వామి కి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నం అన్నారు. అలాగే యాదగిరి గుట్టలో సహకరించిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియచేసారు. పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ పెట్టి దశాబ్ద కాలం దాటిన పదవి వ్యామోహం లేకుండా డబ్బు కాంక్ష లేకుండా ఎన్నో అవమానాలను భరిస్తూ కూడా చాలా చోట్ల తన స్థాయిని తగ్గించుకొని నిలబడి పోరాడి గెలిచినాడు అని గుర్తు చేశారు. ఆంధ్రాలో 100% స్ట్రైక్ రేట్ సాధించి దేశంలోనే 100% స్ట్రైక్ రేట్ సాధించిన మొట్టమొదటి ఘనత దక్కించుకున్న పవన్ కళ్యాణ్ అన్నారు.ఇలాగే మునుముందు కూడా తన విజయం పరంపర కొనసాగాలని కోరుకున్నామన్నారు. మేము 100 కి పైగా జనసైనికులం గిరిప్రక్షణకు శ్రీకారం చుట్టినామని తెలియజేసారు. రానున్న రోజులలో పవన్ కళ్యాణ్ కూడా యాదగిరి గుట్ట సందర్శిస్తారని అందరిలాగే తాము ఆశిస్తున్నాము అని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ జిల్లా జనసేన నాయకుడు గడ్డం రాకేష్ మాట్లాడుతూ ఈ గిరి ప్రదక్షిణ ముఖ్య ఉద్దేశం తెలంగాణలో జనసేన పార్టీ బలమైన శక్తిగా ఎదగాలనీ, పవన్ కళ్యాణ్ సీఎం అవ్వాలనీ రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి పవన్ కళ్యాణ్ గారిని ఆదర్శంగా తీసుకొని యువత పెద్ద యెత్తున రాజకీయాల్లోకి రావాలి అని అన్నారు. జి ఎం ర్ బృందావన్ డైరక్టర్ పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ తనకు కూడా పవన్ కళ్యాణ్ గారు అంటే ఎంతో ఇష్టమని ,ఆదర్శం అని జనసేన పార్టీ బలోపేతానికి తానుకూడా తనవంతుగా ఎల్లవేళలా సహాయసహకారాలు అందించడానికి సిద్ధం అన్నారు. భువనగిరి జిల్లా నాయకులు మామిడాల రమేష్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తమ ఆరాధ్య నాయకుడు అని గొప్ప. ఆయన స్ఫూర్తితోనే రాజకీయాలలోకి వచ్చానన్నాడు.ఈ కార్యక్రమంలో ముఖ్య వరంగల్ నేతలు అబిలాష్ , సురేష్ , దయాకర్ , శివాజీ , రేవంత్ , హరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక వర్షాల నుండి పంటల సంరక్షణకు చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు

## ఏవో బోగ శ్రీనివాస్



ఖానాపురం (గౌతమ్ న్యూస్): ప్రస్తుతం కురుస్తున్న అదిక వర్షాల నుండి పంటల సంరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకొవాలని వరంగల్ జిల్లా ఖానాపురం మండల వ్యవసాయ అధికారి బోగశ్రీనివాస్ అన్నారు.ఈసందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు.భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుండి మురుగు నీటిని తీసివేయాలి. రాబోవు రెండు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేయాలి.

వరి : ప్రస్తుతం దుబ్బు చేసే దశలో ఉంది. బ్యాక్టీరియా ఎండు ఆకు తెగులు ఆశించే అవకాశం ఉంది. కాబట్టి రైతులు 0.2 గ్రాములు ప్లాంటమైసిన్ మందు ను లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి. అలాగే కాండం కుళ్ళు రావడానికి కూడా అవకాశం ఎక్కువ, 2. 5 గ్రా. కార్బెండజిమ్ ం మ్యాంకోజేబ్ శిలీంద్రనాశక మందును లేదా ఒక మిల్లీలీటరు మైసిన్ వాలిడామైసిన్ కానీ లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. అగ్గి తెగులు కూడా రావడానికి అవకాశం ఎక్కువ. తెగులు గమనించినట్లయితే 0.6 గ్రాముల ట్రై సైక్లోజోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. రెండవ దఫా యూరియా ని వేసుకోవడానికి అనుకూలమైన సమయం. బ్యాక్టీరియా ఎండాకు తెగులు గనుక ఆశించి ఉన్నట్లయితే నత్రజని మోతాదుకు మించి ఉపయోగించకూడదు లేదా వేసుకోవడం వాయిదా వేసుకోవాలి.



ప్రత్తి : ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు తగ్గిన తరువాత ఎకరాకు 25 కిలోల యూరియా మరియు 20కిలోల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ రసాయనిక ఎరువులను పైపాటుగా పంటకు మొక్కల మొదళ్ళలో 7-10 సెం. మీ దూరంలో పాదులుతీసి రసాయనిక ఎరువులను వేసి మట్టితో కప్పవలెను. ముంపుకు గురైన పంట త్వరగా కోలుకోవడానికి 19:19:19 లేదా 13-0-45 లేదా 10 గ్రా. యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. పిండి నల్లి రావడానికి అవకాశం ఎక్కువ, ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా రెండు మిల్లీలీటర్ల ఫిప్రోనిల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి నేల ద్వారా వ్యాప్తి చెందే ఎండు తెగులు నివారించుటకు 3 గ్రా. కాపర్-ఆక్సి-క్లోరైడ్ లేదా ఆల్టర్నేరియా ఆకు మచ్చ తెగులు కొరకు 2. 5 గ్రా. కార్బెండజిమ్ ం మ్యాంకోజేబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

మొక్కజొన్న : అధిక వర్షాల వలన నేలలో భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం పంట మోకాలు ఎత్తు నుండి జల్లు కట్టే దశ వరకు ఉంది. కావున వర్షాలు నిలిచిన తర్వాత మోకాలు ఎత్తు దశలో ఉన్నా పంటకు 5 గ్రా. 19-19-19 లేదా 20 గ్రా డిఎపి మందును లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలి. వర్షాలు పూర్తిగా తగ్గిన తర్వాత వర్షాధార పంటకు పైపాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15 కిలోల పోటాష్ ను వేసుకోవాలి. బ్యాక్టీరియా కాండంకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఎక్కువ నివారణ కొరకు బ్లీచింగ్ పౌడర్ ను 5 కిలోలు వేసుకోవాలి. కత్తెర పురుగును కూడా గమనించుకుంటూ అవసరమైనట్లయితే 0.3 మిల్లీ లీటర్ల క్లోరైంటినిపోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రైతులకు సూచించారు.

# ఎస్సీ గురుకులాల్లో మానసిక ఉల్లాస తరగతుల ను బోధించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలి

## ఎమ్మెల్సీ కోదండరాం కు ఏ ఐ వై ఎఫ్ బృందం వినతి



హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): ఎస్సీ గురుకులాల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే సైకాలజీ తరగతులను భోధించడానికి బ్రహ్మకుమారీస్ సంస్థతో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ గురుకుల కార్యదర్శి వివిస్. అలగు వర్షిని సెప్టెంబర్ 2న ఒప్పందం చేసుకోనున్నారని,. అయితే, ఆధ్యాత్మికం పేరుతో మత ఛాందస విధానాలను బోధించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, ఈ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు అధ్యాపకులు కోదండరాం కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు మాట్లాడుతూ విద్యార్థులకు శాస్త్రీయ దృక్పధాన్ని పెంపొందించే విధానాలను అవలంబించాలని భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 అధికరణలో స్పష్టం చేశారన్నారు. కానీ, గురుకులాల్లో విద్యార్థులపై మత బోధను రుద్దుతున్నారా? అనే అనుమానాన్ని కల్గిస్తున్నాయని వారు అన్నారు. గురుకులాల పరిధిలోని విద్యార్థుల్లో ఆందోళనను తగ్గించి, ఆత్మహత్యలను అరికట్టేందుకు వారికి అవగాహన కల్పించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ఈ తరగతుల్లో ప్రధానంగా ధ్యానం, మోటివేషన్, ఆందోళన నుంచి బయటపడడం వంటి తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు సైకాలజిస్టులతో క్లాసులను ఏర్పాటు చేయాలన్నారు. ఎస్సీ గురుకులాల్లో ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయుల బదిలీల్లో స్టూడెంట్ కౌన్సెలింగ్ సెల్ మూతపడ్డాయని, వాటిని సత్వరమే నియామకాలు చేపట్టి కౌన్సిలర్లు,మానసిక నిపుణుల పోస్టులను భర్తీ చేయాలన్నారు. కానీ, గురుకుల కార్యదర్శి అలుగు వర్షిని ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మానసిక ఒత్తిడికి గురయ్యేటప్పుడు సైకాలజిస్టులతో క్లాసులు చెప్పించాలే తప్ప ఆధ్యాత్మిక భావజాలాన్ని రుద్ది చొప్పించే బ్రహ్మకుమారీస్ సంస్థతో చేసుకోనున్న ఒప్పందాన్ని ఉపసంహరించుకునేలా కోదండరాం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి, ఒప్పందాన్ని రద్దు చేయించేలా చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ వినతిలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.

# ఎంత మంది ఉన్నా అందరికీ నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తాం



**హైదరాబాద్, :** ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మీడియాతో మంత్రి తుమ్మల మాట్లాడారు. మున్నేరు వాగు ఉదృతంగా ప్రవహించటంతో ప్రకాష్ నగర్ లో పెద్ద ఎత్తున వరద వచ్చిందన్నారు. దీంతో రక్షణ చర్యలు చేపట్టాడానికి అటంకం ఏర్పడిందని, వాతావరణం అనుకూలించక రక్షణ చర్యలు లేట్ అవ్వటంతో బాధితులు అసహనం వ్యక్తం చేశారని అన్నారు. వాతావరణం అనుకూలించక తెలంగాణ హెలిప్యాడ్ రావటానికి ఇబ్బందులు ఎదురయ్యాయని ఆయన తెలిపారు. ఆంధ్ర హెలిప్యాడ్‌లో ఫ్యూయిల్ నింపుకొని వచ్చే వరకు ఆలస్యం అయిందని తెలిపారు. మున్నేరు బ్రిడ్జి వద్ద చిక్కుకున్న పది మంది సురక్షితంగా బయటపడ్డారు. డ్రోన్‌ల ద్వారా కావాల్సిన సామాగ్రిని బాధితులకు పంపించాం. ఖమ్మంలో పది ప్రాంతాల వరకు నీట మునిగాయి. ఎవ్వరికి ప్రాణ నష్టం జరగకుండా చూశాం.పాలేరు లోని వరద దాటికి ఒకరు మృతి చెందారు. ఇళ్ళు అన్ని రహదారులు అన్ని బురద మయం అయి తీవ్ర ఇబ్బందులు ప్రజలు ఎదుర్కుంటున్నారు.సహయక చర్యల్లో భాగంగా జిల్లాలో ఉన్న మునిసిపల్ సిబ్బంది ని అందరిని పిలిపించి మరమ్మతులు చేపిస్తామన్నారు. విద్యుత్ పునరద్దిస్తామని, ఎంత మంది ఉన్నా అందరికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.. సాయంత్రం ముఖ్యమంత్రి పొగ్రాం లోపే అందరికి సహయం అందిస్తామని, అని ప్రాంతాల్లో ప్రజలు కుదటపడే వరకు అన్ని స్వచ్ఛంద సేవలు ముందుకు రావాలని తుమ్మల పిలుపు నిచ్చారు. ఎంత ఖర్చు అయిన సహయ సహకారలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. వరద ప్రభావంపై ఎప్పటికప్పుడు సమాచారం ప్రభుత్వ దృష్టి కి తీసుకొచ్చిన మీడియా కు ప్రభుత్వం పరంగా కృతజ్ఞతలు తెలిపారు. అధికారులతో సంప్రదించి కొన్ని ప్రాంతాలు సీఎం పర్యటించనున్నారు. ప్రస్తుత పరిష్కర దిశ ఆలోచనలు చేస్తున్నం.బాధితులకు ఎలాంటి ఉపశమనం ఇవ్వాలో ముఖ్యమంత్రి పర్యటన అనంతరం తెలుపుతాం..జిల్లాలో అన్ని శాఖలను ఖమ్మం పిలుపిస్తున్నాం.ఆరోగ్య సమస్యలు రాకుండా హెల్త్ క్యాంపులు పెట్టిస్తాంఖమ్మం లో ఎన్ని ఇళ్ళు మునిగాయి ఎంటి అనేది సమాచారం తీసుకొని బాధితులకు సహయ సహకారాలు అందిస్తాం ముందుగా శానిటేజ్ వర్క్ చేపించి తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి అయిన తరువాత నష్టం పరిహారం చెప్తాం అని తెలియజేశారు.

# ఈ టైమ్ లో నిబంధనలు, షరతులు అడ్డురాకూడదు, సీఎం చంద్రబాబు ఆర్డర్



**అమరావతి,:** భారీ వర్షాల కారణంగా తెలుగు రాష్ట్రాలు అతలాకుతలమైన విషయం తెలిసిందే. ప్రజల సమస్యలు తీర్చడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శక్తి వంచన లేకుండా పని చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఆ రాష్ట్ర మంత్రులు, తెలంగాణలో ఆ రాష్ట్ర మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాల కలెక్టర్లు వరద బాధితులకు ఆహారం, మంచినీళ్లు అందించడానికి చర్యలు తీసుకుంటున్నారు. విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు వెంటనే సహాయం చేయడానికి ఎలాంటి షరతులు, పరిమితులు, నిబంధనలు లేకుండా ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు నాయుడు మంత్రులు, అధికారులు అందరికి ఆదేశాలు జారీ చేశారని ఆంధ్రప్రదేశ్ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సోమవారం విజయవాడలో మీడియాతో మాట్లాడిన మంత్రి పయ్యావుల కేశవ్ వరద బాధితులకు వెంటనే న్యాయం చేయడానికి శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తున్నామని అన్నారు. విజయవాడలో సీఎం చంద్రబాబు నాయుడు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, మంత్రులు అందరికీ బాధ్యతలు అప్పగించారని, జిల్లా కలెక్టర్లతో కలిసి సమన్వయంతో మేము పనిచేస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. విజయవాడలో గత ఐదు సంవత్సరాలలో కాలువల్లో సక్రమంగా పూడికలు తీయకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదురైనాయని, నదిలో కలిసే మార్గాలన్నీ మూసుకుపోయాయని, గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోపించారు. ఒక మంత్రికి రెండు డివిజన్లు చొప్పున బాధ్యతలు అప్పగించారని, సమన్వయంతో అందరూ కలిసి పని చేస్తున్నామని, విజయవాడ నుండి సీఎం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగాన్ని మొత్తం పర్యవేక్షిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ప్రజలకు ఆహారం, నీరు సరఫరా చేస్తున్నామని, బాధితులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే కేంద్ర హోంమంత్రితో మాట్లాడారని, ఎన్ డీఆర్ఎఫ్, ఎస్ డీఆర్ఎఫ్ సమన్వయంతో పని చేస్తున్నాయని, ఆంధ్రప్రదేశ్ లో వరబాధిత ప్రజలను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నదని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. వరదల వలన ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే ఇప్పుడు కూడా వైసీపీ నాయకులు మా ప్రభుత్వం పైన బురద చల్లడానికి ప్రయత్నిస్తున్నారని మంత్రి పయ్యావుల కేశవ్ మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ లో వరద బాధితులను ఆదుకోవడానికి, వారికి పునరావాసం కల్పించడానికి చంద్రబాబు ప్రభుత్వం కట్టుబడి ఉందని, వైసీపీ నాయకుల ఆరోపణలు పట్టించుకోకుండా మా పని మేము చేస్తున్నామని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు.

# హైడ్రా కూల్చివేతలకు బ్రేక్.. కానీ ఏవీ రంగనాథ్ చేస్తున్న పనికి షాక్!



**హైదరాబాద్, :** హైదరాబాద్లో చెరువుల ఆక్రమణలు, బఫర్ జోన్ లు, ఎఫ్టిఎల్ పరిధి లో నిర్మించిన అక్రమ కట్టడాలు, ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాల పైన ఉక్కు పాదం మోపుతున్న హైడ్రా దూకుడుగా ముందుకు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే తాజాగా హైడ్రా కార్యకలాపాలకు బ్రేక్ పడింది. రాష్ట్రంలో భారీ వర్షాలు నేపథ్యంలో హైడ్రా కూల్చివేతలకు బ్రేక్ ఇచ్చారు.

## హైడ్రా కూల్చివేతలకు బ్రేక్.. అయినా రంగంలోకి రంగనాథ్

హైడ్రా టీమ్ అంతా ప్రస్తుతం భారీ వర్షాల కారణంగా తలెత్తున ఇబ్బందులను పరిష్కరించడానికి వరద సహాయక చర్యలలో పాల్గొంటున్న నేపథ్యంలో హైడ్రా కూల్చివేతలకు బ్రేక్ ఇచ్చినట్టు సమాచారం. అయితే ప్రస్తుతం కూల్చివేతలకు బ్రేక్ ఇచ్చినప్పటికీ చెరువుల చుట్టుపక్కల కాలనీలలో పర్యటిస్తూ వరద ముంపు ప్రాంతాలను మార్క్ చేస్తున్నారు హైడ్రా చీఫ్ రంగనాథ్. దీంతో కాలనీవాసులలో ఆందోళన పట్టుకుంది.

## వరద ముంపు ప్రాంతాలను మార్క్ చేస్తున్న ఏవీ రంగనాథ్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వరద సహాయక చర్యలలో హైడ్రా బృందాలు పాల్గొంటున్న వేళ హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సైతం రంగంలోకి దిగి లోతట్టు ప్రాంతాలలో పర్యటిస్తున్నారు. వాటర్ లాగిన్ పాయింట్స్ ను గమనిస్తున్నారు. కాలనీలు నీటి మునగడానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకుంటున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత జలమయమైన ప్రాంతాలకు హైడ్రా నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని ప్రస్తుతం చర్చ జరుగుతుంది.

## ఇప్పటికే నోటీసులు... వర్షాలు తగ్గాక మళ్ళీ కూల్చివేతలు

ఇప్పటికే ఎఫ్టిఎల్ పరిధిలో నిర్మాణాలకు నోటీసులు ఇవ్వగా, మరికొన్ని ప్రాంతాలకు కూడా నోటీసులు ఇవ్వడానికి హైడ్రా చీఫ్ సిద్ధమవుతున్నట్టు సమాచారం .ఇప్పటికే హైడ్రా నుంచి నోటీసులు అందుకున్న వారు వారం రోజుల్లోగా ఇల్లు ఖాళీ చేయాలని లేకుంటే కూల్చివేతలు కొనసాగిస్తామని హెచ్చరిస్తున్నారు. ఇక వర్షాలు తగ్గిన తర్వాత మరికొందరు బడా బాబుల భరతం పట్టేందుకు హైడ్రా రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తుంది.

## వరదలు తగ్గాక టార్గెట్ ఆ భవనాలే

ఇప్పటికే నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో పాటు 200 కు పైగా అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి సోదరుడి ఇంటికి కూడా హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఇక వర్షాలు తగ్గిన తర్వాత అక్బరుద్దీన్ ఓవైసీ ఫాతిమా కాలేజీ, కేటీఆర్ ఫామ్ హౌస్ లను కూల్చేందుకు హైడ్రా రంగం సిద్ధం చేసిందని సమాచారం .ఏది ఏమైనప్పటికీ ప్రస్తుతం హైడ్రా కూల్చివేతలకు పడిన బ్రేక్ తాత్కాలికమేనని, వర్షాలు వరదలు తగ్గిన తర్వాత మరో మారు కూల్చివేతల దూకుడు కొనసాగుతుందని సమాచారం.ు

# భారీ వర్షాల వేళ సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్, :** సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారు. భారీ వర్ష సూచన ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తం కావాలన్నారు. కలెక్టరేట్లలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి, కమాండ్ కంట్రోల్ సెంటర్తో అనుసంధానం చేయాలన్నారు. అత్యవసర సేవల కోసం 8 పోలీస్ బెటాలియన్లకు ఎన్డీఆర్ఎఫ్ తరహా శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. వరదల్లో చనిపోయిన పశువులు, మేకలు, గొర్రెలకు పరిహారం పెంచాలని, జాతీయ విపత్తుగా పరిగణనించి తక్షణ సాయానికై కేంద్రానికి లేఖ రాయాలన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల కలెక్టర్లకు తక్షణ సహాయం కింద రూ. 5 కోట్లు కేటాయించారు. వరద మృతుల కుటుంబాలకు పరిహారంపై రేవంత్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వరదల వల్ల మృతి చెందిన కుటుంబాలకు ఇప్పటి వరకు రూ.4 లక్షల పరిహారం ఇస్తుండగా.. దాన్ని రూ.5 లక్షలకు పెంచారు. వరద నష్టంపై సమగ్ర నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని అధికారులను సీఎం రేవంత్ ఆదేశించారు. హైదరాబాద్లో వర్షాల సమయంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా కమిషనర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని, విద్యుత్ సరఫరాలో తలెత్తిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సీఎం ఆదేశాలిచ్చారు.

# 'హౌటూ రెస్పెక్ట్ ఉమెన్'




'మన తరాలన్నీ స్త్రీ సాధికారత కోసం పనిచేస్తూనే ఉన్నాయి. కానీ సాధికారత సాధించిన స్త్రీలతో ఎలా ఉండాలనే విషయాన్ని మాత్రం చెప్పలేకపోయాయి' అని ఒక పరిశీలనను మిత్రుడు పోస్టు చేశాడు. మహిళలు ముందుకు రావాలి, సమానత సాధించాలి, అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ మాట్లాడుతారు. కానీ, అభివృద్ధి చెందిన మహిళల పట్ల ఎలా ప్రవర్తించాలి? అనే ఆలోచనను మన సమాజం పురుషులకు నేర్పలేకపోవటం విచారకరం. ఎందుకంటే మొన్న కలకత్తా ఘటనలో డాక్టర్ మౌమితా మెడిసిన్లో పీజీ చేస్తున్న ఉన్నత విద్యాధికురాలు.అంతేకాదు, ఇప్పటికీ దేశంలోని మహిళా వైద్యులు ఎక్కువగా అభద్రతలో ఉన్నారని ఐ.ఎం.ఏ అధ్యయనం చెబుతున్నది. రాత్రిపూట వైద్యసేవలు అందించటానికి భయపడుతున్నారనీ తెలిపింది. వీళ్లే కాదు. ఈ మధ్యనే వెలుగులోకి వచ్చిన ముంబయి నటి కాదంబరి జత్వానీ సినీరంగంలో ఎదిగిన కళాకారిణి.తనను లైంగిక వేధింపులకు గురిచేశాడని వ్యాపారవేత్త జిందాల్పై కేసుపెడితే, అప్పటి ఏపీ ప్రభుత్వం వ్యాపార కుటుంబాన్ని రక్షించడానికి ఆమెపై కేసుపెట్టి చిత్రవధకు గురిచేశారని స్వయంగా ఆమే ఘోషిస్తున్నది. 2019లో హైద్రాబాద్, శంషాబాద్లో జరిగిన లైంగికదాడి, హత్యకు గురైన అమ్మాయి కూడా వెటర్నరీ డాక్టరే. పురుషులతో సమానంగా ఎదిగిన అమ్మాయే. ఢిల్లీ నిర్భయ, ఉన్నావ్, హత్రాస్ సంఘటనల్లో దారుణంగా, రాక్షసంగా అమ్మాయిలు హత్యచేయబడ్డారు. ఇక ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట లైంగిక వేధింపుల ఘటన, హత్య జరుగుతూనే ఉంది. ఏ విభాగం, వ్యవస్థా కూడా ఈ వేధింపులు లేకు ండా లేదు. ఇటీవలే జస్టిస్ హేమా కమిటీ ఇచ్చిన నివేదికలో కేరళలోని సినీపరిశ్రమలో మహిళలపై వేధింపులు తీవ్రంగా ఉన్నాయని వివరించారు. అంతకుముందు టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అన్ని చోట్లా కాస్టింగ్ కౌచ్కు పాల్పడుతున్నారని 'మీటూ' ఉద్యమం నడిచింది. ఇక కళాశాలల్లో, హాస్టళ్లలో, పాఠశాలల్లో ఆడపిల్లలపై వేధింపులు ఆగటం లేదు. మొన్న ఆంధ్రప్రదేశ్లోని కృష్ణా జిల్లాలో గుడ్లవల్లేరు ఇంజనీరింగు కాలేజీలో ఆడపిల్లలు నివసిస్తున్న హాస్టలు బాత్ రూముల్లో హిడెన్ కెమెరాలు అమర్చి వీడియోలు తీస్తున్నారనే ఘటన విద్యార్థినుల ఆందోళనతో వెలుగులోకి వచ్చింది. ఉన్నత చదువులు చదువుకుంటారని, మంచి విద్యాసంస్థ అని మా పిల్లలను పంపించామని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. భారతదేశంలో ఈ వేధింపుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. ప్రతి పది నిమిషాలకు ఒక అత్యాచారం జరుగుతోంది. ఇక ప్రేమించలేదని చేసే హత్యలు, ప్రేమించిందని కుటుంబ సభ్యులు చేసే హత్యలు కోకొల్లలు. బాబాలు, యోగులు, గురు వుల పేరుతో దుర్మార్గాలూ బయటపడుతున్నాయి. మొన్న కర్నాటకలో మురుగ మత పీఠాధిపతి శివ మూర్తి తమను లైంగికంగా వేధించాడని పాఠశాల విద్యార్థినులు చెప్పగా విచారించిన కమిటీ నిజమేనని తేల్చింది. ఇలా ఎన్నయినా ఉదహరించవచ్చు. ఇప్పుడు మన తెలంగాణ ప్రభుత్వంలోని మంత్రి సీతక్క 'హౌటూ రెస్పెక్ట్ ఉమెన్' అనే పేరుతో పాఠ్యాంశాన్ని విద్యార్థులకు బోధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. శిక్ష, శిక్షణ రెండూ ఏకకాలంలో జరిగితేనే నేరాలను అరికట్టవచ్చని చెప్పారు. మంచి ప్రయత్నమే. కానీ, మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచాక, సమానత్వం, ప్రజాస్వామ్య భావనలతో పాలన ఇస్తున్నామని చెప్పుకున్న తర్వాతా%ొ% ఇప్పుడు మహిళలతో ఎట్లా ప్రవర్తించాలో, వారినెలా గౌరవించాలో అనేది తెలుసుకోవా ల్సిన దశలోనే ఉన్నాము. అదీ విషాదం. ఎదుటి మనుషులను, భిన్న అభిప్రాయాలను, మనతోనే ఉన్న ఇతర మతాలను, వారి ఆచారాలను, ఆహారాలను, ఆహార్యాలను ఎలా గౌరవించాలో కూడా ఇంకా నేర్చుకోనేలేదు. వైవిధ్యాల పట్ల అవగాహనా కలుగలేదు.ఈ బేధాలనే శతృష్వరితంగా మార్చేస్తున్న ఘటనలను చూస్తున్నాం. నేడు మహిళలను ఎలా గౌరవించాలో అనే విషయాలను ప్రజలకు అందించాల్సిన ప్రభుత్వ నిర్వాహకులు, సనాతన ధర్మం పేరుతో మనువాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్నారు. దేశంలో స్త్రీని అబలగా కేవలం వంటింటికి, పిల్లలుకనేందుకు పరిమితం చేసే భావనలే వారి ఆలోచనలుగా ఉన్నాయి. రెండోవైపు స్త్రీలను, వారి అందాలను కాదు, అంగాలని వ్యాపార సరుకుగా మారుస్తున్న వ్యవస్థా విధానం మనపై ఆధిపత్యం చేస్తూవున్నది. ఈ రెండింటినీ ఎదుర్కోవాల్సిన సందర్భం ఇది. ఇప్పుడు జస్టిస్ కోసం నినదించే యువత, తల్లిదండ్రులూ, ఈ అవగాహనతో పనిచేస్తే ముందడుగేయగలం!

# కేరళ ముందడుగు



మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులపై జస్టిస్ హేమా కమిటీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో– సినిమా రంగంలోని మహిళలకు గౌరవమూ, రక్షణ చేకూర్చే చర్యలపై మరొకసారి చర్చ జరుగుతోంది. అవకాశాల కోసం పోటీపడే ఈ రంగంలో ఆ అభిలాషనే ఆసరాగా తీసుకొని కాస్టింగ్ కౌచ్కు పాల్పడుతున్న సంఘటనలపై చాలాకాలంగా నిరసన వ్యక్తమవుతోంది. 2006లో బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్.. ఇలా అన్ని చోట్లా పెద్దఎత్తున మీటూ ఉద్యమం జరిగింది. తమకు ఎదురైన లైంగిక వేధింపులపై ఎందరో బాధిత మహిళలు గొంతెత్తారు. ఆ తరువాత, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు వంటివి తప్ప దాదాపుగా ఏ పరిశ్రమలోనూ విచారణ జరప లేదు, ఎలాంటి నిర్దిష్ట చర్యలూ చేపట్టలేదు. కేరళలో 2017 ఫిబ్రవరిలో భావన అనే నటిపై కారులోనే కొందరు లైంగిక దాడికి ప్రయత్నించటం, ఆమె తప్పించుకొని రెండోరోజు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిన నేపథ్యంలో– చిత్ర పరిశ్రమలో జరుగుతున్న లైంగిక వేధింపులపై పలువురు స్పందించారు. విమెన్ వింగ్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యుసిసి) ఏర్పడి, ముఖ్యమంత్రి పినరయి విజయన్కు వినతిపత్రం ఇచ్చారు. వామపక్ష ప్రభుత్వం వెంటనే స్పందించి, హైకోర్టు రిటైర్డు న్యాయమూర్తి జస్టిస్ కె.హేమ నేతృత్వాన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ముందుకు నేరుగా వచ్చి మాట్లాడటానికి కొంతమంది వెనకాడుతున్నారని తెలిశాక– ఫిర్యాదుదారుల వివరాలు, విషయాలూ ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టబోమని, ఏ రూపంలోనైనా తమకు వాంగ్మూలాలు అందజేయవచ్చునని జస్టిస్ హేమా కమిటీ ప్రకటించింది. ఎక్కువమందిని కలవటానికి, వారి ఫిర్యాదులు నమోదు చేయటానికి ప్రాధాన్యం ఇచ్చింది. రెండేళ్ల పాటు విచారణ జరిపి, 2019 డిసెంబరు 31న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆ నివేదికను బయటపెట్టమని కొందరు డిమాండు చేయగా– అంశాల్లోని సున్నితత్వం, ఫిర్యాదుదారుల గోప్యత తదితర కారణాల వల్ల నివేదిక బహిరంగ వెల్లడికి జస్టిస్ హేమ కమిటీ ఒప్పుకోలేదు. సున్నిత అంశాలను మినహాయించి, మిగతా అంశాలను వెల్లడించా ల్సిందిగా ఇటీవల హైకోర్టు ఆదేశించటంతో ఆగస్టు 17న ఈ నివేదిక బహిర్గతమైంది. జస్టిస్ హేమా కమిటీ ఈ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావించింది. మలయాళ సినిమా పరిశ్రమలో కొంతమంది మగ దర్శకుల, నటుల పెత్తనం సాగుతోందనీబీ ప్రశ్నించేవారిపై అనధికార నిషేధం కొనసాగుతోందనీబీ మహిళా నటులపై లైంగిక వేధింపులు సాగుతున్నాయనీబీ సర్దుకుపోవడం, రాజీపడడం అనేది ఒక సూత్రంగా అమలు చేయబడుతోందని వివరించింది. జూనియర్ నటుల పట్ల తీవ్రమైన వివక్ష ఉందని, పని ప్రదేశాల్లో బట్టలు మార్చుకోవటానికి కానీ, కాలకృత్యాలు తీర్చుకోవటానికి కానీ తగిన ఏర్పాట్లు ఉండడం లేదని పేర్కొంది. చిన్న నటులతో రాతపూర్వక ఒప్పందాలు ఉండడం లేదని, ఎక్కువ పని చేయించుకొని తక్కువ వేతనాలు ఇస్తున్నారని తెలిపింది. ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించింది. నాలుగేళ్ల క్రితం నివేదిక తనకు అందిన నాటి నుంచి సినీ పరిశ్రమలో మహిళలకు రక్షణ చర్యలను ఎల్డిఎఫ్ ప్రభుత్వం చేపట్టింది. నిర్మాతల మండలితో, దర్శకులతో సంప్రదింపులు జరిపి, షూటింగ్ ప్రదేశాల్లో మహిళలకు తగు సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకొంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే ప్రధాన ఉద్దేశంగా ఉన్న కొన్ని శక్తులు ఈ నివేదికలోని సున్నితాంశాలపై రచ్చ చేస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దటానికి, మహిళల ఆత్మగౌరవం కాపాడ్డానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే కమిటీ వేసి విచారణ జరిపించామని ముఖ్యమంత్రి పినరన్ విజయన్ మరోసారి స్పష్టం చేశారు. కేరళ సమాజంలో నెలకొని ఉన్న చైతన్యపూరిత వాతావరణం సినీ పరిశ్రమలోనూ ప్రతిబింబిస్తూ ఉంటుంది. హక్కుల పట్ల, ఆత్మగౌరవం పట్ల తగినంత ఎరుకను అక్కడి నటీనటులు ప్రదర్శిస్తారు. మీటూ ఉద్యమం జరిగినా దేశవ్యాప్తంగా ఎక్కడా ఏ ప్రభుత్వమూ ఎలాంటి కమిటీలను వేసి, విచారణ జరపలేదు. కేరళలో మాత్రమే అలాంటి ప్రయత్నం జరిగింది. జస్టిస్ హేమా కమిటీ నివేదికలో పేర్కొన్న పరిస్థితులు అన్ని సినీ పరిశ్రమల్లోనూ నెలకొని ఉన్నాయి. నటీనటులకు సమాన గౌరవం, జూనియర్ నటులకు తగు సదుపాయాల కల్పన, పారితోషికాల్లో తీవ్ర వ్యత్యాసాల నివారణ వంటివి ప్రయత్నపూర్వకంగా అన్ని సినీ పరిశ్రమల్లోనూ కల్పించాల్సి ఉంది. కేరళ వలె ప్రభుత్వాలు అన్నిచోట్లా విచారణ, అధ్యయనం జరిపించి, తగు చర్యలు తీసుకోవాలి.

# అమెరికాను ప్రసన్నం చేసుకోవడానికే



ఉక్రెయిన్కు నరేంద్రమోడీ జరిపిన స్వల్పకాలిక పర్యటనను పెద్ద విజయంగా అమెరికా అనుకూల వర్గాల, కార్పొరేట్ మీడియా ప్రశంసలు కురిపించింది. ఢిల్లీలో జి20 సమావేశం నిర్వహిం చడం ద్వారా అంతర్జాతీయ స్థాయి పెంచుకున్న భారతీయ నేతగా ఈ ప్రశంసకులు ఆయనను కొనియాడారు. వర్ధమాన దేశాల నాయకుడుగా ఆయన గుర్తింపు పొందుతున్నట్టు చెప్పారు. కీవ్కు చారిత్రాత్మక పర్యటన జరపడం ద్వారా రష్యా, ఉక్రెయన్ల నడుమ ఒక మధ్యవర్తిత్వ పాత్ర పోషించేందుకు భారత దేశానికి బాట వేస్తున్నట్టు కూడా ఇవన్నీ చెప్పాయి. అయితే ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ మోడీ పర్యటన తర్వాత జరిపిన మీడియా గోష్టిలో కొన్ని కటువైన వ్యాఖ్యలు చేయడం ఈ వందిమాగధ మీడియా, అమెరికా అనుకూల వ్యాఖ్యాతల దురదృష్టం. రష్యా దగ్గర ఇండియా చమురు కొనడం ద్వారా దాని ఆయుధ పరిశ్రమకు నిధులు సమకూర్చడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. శిఖరాగ్ర శాంతి సమావేశం జరపడంలో ఇండియాకు ఎలాంటి పాత్ర కల్పించడానికి జెలన్స్కీ నిరాకరించారు. శాంతి సదస్సు ప్రకటనలో పాలుపంచుకోని ఒక దేశంలో తాను ఒక శిఖరాగ్ర శాంతి సదస్సు జరపలేనని స్పష్టం చేశారు. స్విడ్జర్లాండ్లో జరిగిన శాంతి సదస్సు సంయుక్త ప్రకటనలో భారత దేశం పాలు పంచుకోకపోవడాన్ని ఆయన ఆ విధంగా ప్రస్తావించారు. విదేశాంగ శాఖ సహాయ కార్యదర్శి ఆ సదస్సుకు హాజరైనారు గానీ తుది ప్రకటనపై ఇండియా సంతకం చేయలేదు. తాను ఇండియా సందర్శించే సమయానికి అది తనవైపున వుండాలి గానీ అమెరికా, రష్యాల మధ్య సమతూక స్థితిలో వుండకూడదని కూడా జెలన్స్కీ వ్యాఖ్యానించారు. జెలెన్స్కీ మాటల తీరు చూస్తే ఆయన మోడీ కూడా తనలాగే అమెరికా జూనియర్ మిత్రుడని భావించినట్టు కనిపిస్తుంది. కాబట్టి తాను ఇలా మాట్లాడినా చెల్లుబాటవుతుందని కూడా ఆయన తలపోసినట్టున్నారు.

## కోపం తగ్గించడానికి తంటాలు

భారత దేశం ఏదో విశ్వగురు అనుకునే వారికి తప్ప మిగిలిన వారందరికీ మోడీ కీవ్ పర్యటన ఉద్దేశమేమిటో స్పష్టమైంది. మాస్కోకు మోడీ పర్యటన వాషింగ్టన్లో నాటో 75వ వార్షికోత్సవంతో పాటే జరిగింది. మోడీ పుతిన్ను ఆలింగనం చేసుకోవడం, ఆయన నుంచి అత్యున్నత రష్యన్ పౌర పురస్కారం స్వీకరించడం అమెరికాకు ఆగ్రహం తెప్పించింది. పుతిన్ నాయకత్వంలోని రష్యాకు వ్యతిరేకంగా అన్ని శక్తులనూ మొహరించేందుకే నాటో సమావేశం ఉద్దేశించబడింది. అమెరికాకు ఇండో పసిఫిక్ నేస్తంగా వున్న మిత్ర దేశం సరిగ్గా ఆ సమయంలోనే బాహాటంగా శత్రువుతో కలసి కనిపిస్తున్నది. బైడెన్ ప్రభుత్వ ప్రతినిధులు అనేకమంది జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ నుంచి విదేశాంగ శాఖ ప్రతినిధి వరకూ దీనిపై తమ అనంగీకారం ప్రకటించారు. చివరి హెచ్చరిక జారీ చేసే పని మాత్రం భారత్లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టికి అప్పగించారు. భారత అమెరికా రక్షణ భాగస్వామ్యం ప్రపంచంలో ఎంతో ప్రభావశీలమైందనీ అయితే దాన్ని ఎలాగైనా చెల్లిపోతుందన్నట్టు తీసుకోవడం తగదనీ ఆయన హెచ్చరించారు. "ఇండియా వ్యూహాత్మక స్వయం నిర్ణయాధికారం ఇష్టపడుతుందని నాకు తెలుసు. అయితే ఘర్షణ సమయాల్లో వ్యూహాత్మక స్వయం నిర్ణయాధికారం వంటిదేదీ వుండబోదు" అన్నా రాయన. మోడీ రష్యా పర్యటన తర్వాత రెండు రోజులకే భద్రతా విషయాల సలహాదారు అజిత్ దోవల్ అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ను కలుసుకున్నారు. అమెరికన్లను బుజ్జ గించడమే ఈ సమావేశం ఉద్దేశం. వ్యూహాత్మక కలయికకు ఇండియా తీవ్రంగానే కట్టుబడి వుంటుందని చెప్పడం, టోక్యోలో జరగబోయే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరవు తుందనీ నిర్ధారించడం కోసం ఆయన కలిశారు. దీని వెనువెంటనే విదేశాంగ శాఖ వర్గాలు ఆగష్టు మూడవ వారంలో మోడీ ఉక్రెయిన్ పర్యటించే అవకాశం గురించి మాట్లాడ్డం మొదలెట్టారు. కనుక ఇక్కడ విదితమయ్యే విషయం ఒక్కటే. అమెరికాను శాంతింప చేయడానికి, అమెరికా కూటమి పట్ల ఇండియా స్వామిభక్తిని చాటుకోవడానికి మాత్రమే మోడీ ఉక్రెయిన్ సందర్శన తతంగం నిర్వ హించారు.

## రష్యాతో తగ్గించుకుని.. అమెరికా వైపు..

తర్వాత రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అమెరికాకు వెళ్లడం కూడా వారి పట్ల కట్టుబాటును మరింతగా విశదపర్చే ప్రక్రియలో భాగమే. మోడీ కీవ్కు వెళ్లిన రోజునే ఈ పర్యటన కూడా మొదలైంది. నాలుగు రోజుల ఈ పర్యటనలో భద్రతా సరఫరాల ఒప్పందం (ఎస్.ఓ.ఎస్.ఎ)తో పాటు అమెరికా కీలక కమాండ్ కేంద్రాలలో భారతీయ సైనికాధికారులను నియమించడం పైనా అవగాహనపై సంతకాలు చేశారు. అమెరికా నుంచి ఆయుధాల కొనుగోళ్లు జోరుగా సాగుతున్న నేపథ్యంలో 5.86 కోట్ల డాలర్ల విలువైన జలాంతర్గామి విధ్వంసక సోనోబారు పరికరాల అమ్మకానికి అమెరికా అంగీకరించింది. ప్రత్యేకించి ఆయుధ రంగంలో రష్యాతో వున్న దీర్ఘకాలిక అవగాహనను, మరీ ముఖ్యంగా స్వల్ప కాలంలో సైనిక సరఫరాలను ఇండియా వదులుకోలేదు. కానీ అదే సమయంలో మోడీ కీవ్ పర్యటన, రాజ్నాథ్ సింగ్ అమెరికా యాత్ర ప్రభుత్వం చేపట్టిన నూతన మార్గం ఏమిటో చెబుతున్నాయి. అమెరికాతో వ్యూహాత్మక సంఘటనను బలోపేతం చేసుకోవాలనీ, దీర్ఘకాల కోణంలో రష్యాపై ఆధారపడే పరిస్థితిని తగ్గించుకోవడానికి మోడీ ప్రభుత్వం సుముఖంగానే వుందని సంకేత మిస్తున్నాయి. అమెరికా మిత్రపక్షంగా వున్నాక వ్యూహాత్మక స్వయం నిర్ణయాధికారం పెద్దగా ఏమీ వుండబోదనే పాఠం మోడీ సర్కారు నేర్చుకున్నట్టే కనిపిస్తుంది.